RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 6 జనవరి 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:18





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న అతిపెద్ద ఆదివాసీ గిరిజన ఆధ్యాత్మిక వేడుక, మేడారం శ్రీ సమ్మక్క – సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు.మంత్రులు కొండా సురేఖ , ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ని కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# ఈ నెలాఖరులోగా 10 సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపన

## మూడు దశల్లో 94 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

## శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్ధవంతంగా సులువుగా పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసన మండలిలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎ. వి. ఎన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్న కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా జవాబు ఇచ్చారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించుతున్నాం. సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవస్థ వలన అవినీతికి అడ్డుకట్టపడుతుంది.రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను 94 అద్దె భవనాల్లో 50 ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడు దశల్లో వీటికి శాశ్వత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అత్యాధునికంగా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తున్నాం. మొదటి దశలో ఔటర్ రింగ్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి సమీకృత సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మిస్తున్నాం. ఈ 39 సబ్ రిజిస్టర్ కార్యాలయాల నుంచి 69 శాతం ఆదాయం వస్తుంది గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) (ఆర్వో రంగారెడ్డి, గండిపేట్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్) క్లస్టర్ గా విభజించడం జరిగింది, ఈ భవనానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నెల చివరి నాటికి మిగిలిన 10 సమీకృత భవనాలకు కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ప్రభుత్వ తరపున ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రైవేట్ బిల్డర్స్ ఈ భవనాలను నిర్మించేలా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. ఒక్కో సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మూడు నుంచి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. రెండో దశలో జిల్లా కేంద్రాలలో, మూడోదశలో నియోజకవర్గాలలో భవనాలను నిర్మిస్తాం. మొదటి ఐదు సంవత్సరాలు ఈ భవనాల ను నిర్మించిన సంస్థ మెయింటెనెన్స్ చేస్తుందని ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు కూడా లేదు. స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయం కూడా చాలావరకు తగ్గిందని ఒక్కో డాక్యుమెంట్కు 18 నుచి 21 నిమిషాల్లోనే పూర్తవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ వార్తా 2 లో

# జయ జయహే గీతం ద్వారా అందెశ్రీ తెలంగాణ ప్రజలను ఏకం చేశారు

### తెలంగాణ సాంస్కృతిక, సామాజిక పురోగతికి కృషిచేసిన అందే శ్రీ. వారి కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం

### శాసన మండలి లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** జయ జయహే తెలంగాణ గీతం ద్వారా రాష్ట్ర ప్రజలను ఏకం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన అందెశ్రీ సేవలను ప్రభుత్వం గుర్తించింది, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయి ంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అందెశ్రీగా పిలవబడే అందె ఎల్లయ్య తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా రేపర్తి గ్రామంలో అనాధ అయిన అందెశ్రీ పశు వుల కాపరిగా ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని గీత రచయితగా ఎదిగారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎటువంటి సాధికారత విద్య లేకున్నా తెలంగాణ గ్రామీణ మరియు అనగారిన వర్గాలను ప్రతిబింబించేలా ఆయన 3 వేల కవితలు .రచించారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, పోరాటాలు వాటి స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచించిన జయ జయ హే తెలంగాణ గీతం రాష్ట్ర ప్రజలను ఏకం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు. గౌరవనీయమైన వ్యక్తికి ప్రతీకగా నిలిచిన అందెశ్రీ వారసత్వం తెలంగాణ అంతట కొనసాగుతుంది అన్నారు. అందెశ్రీ విప్లవాత్మక కవితలు భావోద్వేగంతో కూడిన గేయాలు కార్మికులు, రైతులు, అణగారిన వర్గాలను ప్రభావితం చేయడమే కాకుండా వారి పోరాటాలను వ్యక్తీకరించాయి, తెలంగాణ సంస్కృతికి స్వరంగా నిలిచాయి అన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా చేయాలని 2- జూన్- 24 న 783 జీవో ద్వారా ఆమోదించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి వారు అందించిన అమూల్యమైన సేవలను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. వారి అకాల మరణంతో నష్టపోయిన వారి కుటుంబం సామాజికంగా, ఆర్థికంగా ఎదుర్కొనే సవాళ్లపై సకాలంలో మానవీయ దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయ సూత్రాలు, పరిపాలన సంబంధమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉందని వివరించారు. ఈ చర్య తెలంగాణ ఐక్యత, పురోగతికి తన జీవితాన్ని అంకితం చేసి సాంస్కృతికి ప్రతీకగా నిలిచిన అందెశ్రీని గుర్తించి గౌరవించి ప్రభుత్వం కుటుంబానికి హామీ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ సమాజం అంటేనే కవులు కళాకారులు, వారి దగ్గర ఉన్న కలలు అన్నీ పీడిత ప్రజల విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం, వారి ఆశయాలు ఆశలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో చాలామంది కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవించుకుంటూ వచ్చిందని తెలిపారు. అందెశ్రీ గేయం జయ జయహే తెలంగాణ ఈ సమాజాన్ని ఏ విధంగా మేలుకొలిపిందో అందరికీ తెలుసు తెలంగాణ ఉద్యమ సమయంలో జయ జయ గీతాన్ని పెద్ద ఎత్తున వాడుకొని రాష్ట్రం వచ్చినాక ఆనాటి పాలకులు ఆ గేయాన్ని, మనిషిని వదిలేసిన గత ప్రభుత్వాన్ని చూసాం అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడగానే ఆ గేయాన్ని అధికారిక గేయంగా ప్రకటించడమే కాకుండా వారిని ఏ రకంగా గౌరవించుకున్నామో రాష్ట్ర ప్రజలందరూ చూశారని తెలిపారు. దురదృష్టవశాత్తు అందే శ్రీ అకాల మరణం చెంది మన మధ్య లేకపోవడాన్ని చింతిస్తూనే వారి గౌరవాన్ని పెంపొందిస్తూ మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అని వారు రాసి, పాడిన పాట స్ఫూర్తితో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. మానవత్వంతో ఈ ప్రభుత్వం అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యతగా భావించి వారి కుమారుడు దత్త సాయి కి ఉన్నత విద్యా శాఖలో డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమించినట్టు తెలిపారు తెలిపారు. 25 నవంబర్ 20 25న ఆర్డినెన్స్ 7 ద్వారా ఉద్యోగ నియామకం చేశామని, ఆరోజు శాసనమండలి సమావేశంలో లేనందున ఆ ఆర్డినెన్స్ ను ఈరోజు అందరి చేత ఏకగ్రీవంగా ఆమోదించుకోవడం హర్షనీయం అన్నారు.

# ప్రజాబలం వార్తకు స్పందన: కదిలిన మున్సిపల్ యంత్రాంగం



RNI N0. TELTEL/2005/16755

ప్రజాబలం

తెలుగు దినపత్రిక

04 Jan 2026 - Page 9

## మురుగుతో నరకప్రాయం – పట్టించుకోని అధికారులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా , జనవరి – 3 (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల పట్టణంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిపోయింది. ఏకంగా మురుగు రోడ్లపై నిలిచిపోవడంతో ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ చూస్తున్న చిత్రం అనంతనగర్, సంజీవయ్యనగర్ లోనిది. డ్రైనేజీ పూర్తిగా నిండిపోవడంతో ప్రవహించక మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో అక్కడి స్థానికులు, నడకదారులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల హాస్పిటల్స్ ఉండటంతో రోగులకు ఇబ్బందిగా మారింది. వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలంలో వర్షం నీరుతో జలమయం అవుతుందన్నారు. పాఠశాల, కళాశాలలు ఉండే ప్రాంతం కావడంతో విద్యార్థులకు సమస్యగా మారింది. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.



కదిలిన మున్సిపల్ యంత్రాంగం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 5 (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల పట్టణంలోని అనంత నగర్, సంజీవయ్య నగర్ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై ‹ప్రజాబలం› దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించారు.వార్త సారాంశం:గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతాల్లో డ్రైనేజీలు నిండిపోయి, మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలు నరకయాతన పడుతున్న వైనాన్ని, పాఠశాల విద్యార్థులు , రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ ‹మురుగుతో నరకప్రాయం – పట్టించుకోని అధికారులు› అనే శీర్షికతో ఆదివారం పత్రికలో వార్త ప్రచురితమైంది.ఈ వార్తపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ , సంబంధిత అధికారులు సోమవారం ఉదయాన్నే సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపారు. మున్సిపల్ కార్మికులు జెసిబిలు ,ఇతర పరికరాలతో డ్రైనేజీ స్లాబ్‌లను తొలగించి, లోపల పేరుకుపోయిన పూడికను తొలగించే పనులు చేపట్టారు. అడ్డంకులను తొలగించి మురుగు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు.

తమ సమస్యపై సానుకూలంగా స్పందించి, తక్షణమే పనులు ప్రారంభించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ‹ప్రజాబలం› పత్రికకు, స్పందించిన మున్సిపల్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాబలం

6 జనవరి 2026 మంగళవారం

# ఇండోర్ ఘటన కనువిప్పుకావాలి

ఏమాత్రం ఆలోచన ఉన్నవారైనా సరే, మంచినీళ్ల పైప్‌లైన్ మీద మరుగుదొడ్డి కడతారా? ఇంటింటికీ సరఫరా అయ్యే నీటిలో మురుగు నీరు వచ్చిన కలుస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? అలా కట్టిన మరుగుదొడ్డి గుంత నుంచి పెల్లుబికిన వ్యర్థ జలాలు, ఆ టాయిలెట్ కింద నుంచి వెళ్తున్న ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌లో కలవడంతో ఇండోర్‌లో విషాదాన్ని మిగిల్చింది.జీవితాన్ని సంతోషంగా గడపాలంటే ముందు ఆరోగ్యం బాగుం డాలి. ఊరికే జబ్బు పడకూడదంటే జనావాసాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా ఉండడంతో పాటు ప్రతిఒక్కరూ సురక్షితమైన తాగునీటికి నోచుకోవాలి. ఈ రెండు కరువైన చోట రోగాలు విజృంభించి అకా ల మరణాలకు మూలమవుతాయి. మన దేశంలో చాలా మందికి కనీసం మంచినీరు అందించలేని పరిస్థితుల్లో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడం ఆలోచించాల్సిన విషయం. ఒక పక్క భారత్ త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుంది అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ సరైన తాగునీటి కోసం కొట్లాడుతున్న పరిస్థితి కానీ, తాగునీటికి సరైన వసతి లేని గ్రామాలు, పట్టణా లు ఇప్పటికీ దేశంలో చాలానే ఉన్నాయి. దేశంలో దాదాపు ప్రతీ ఏటా 37.7 మిలియన్ల మంది నీటి సంబంధించిన వ్యాధు లతో కాలగర్భంలో కలిసిపోతున్నట్లు తెలుస్తోంది. సగటున దేశంలో రోజూ 585 మంది కలుషిత నీరు తాగడం వలన, నీటి సంబంధించిన వ్యాధులతో మరణిస్తున్నారు అని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి.ఇటీవల కాలంలో మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో వరుసగా కలుషిత నీటి ఉదంతాలు చోటుచేసుకోగా తాజాగా స్వచ్ఛ నగరంగా పేరు పొందిన ఇండోర్‌లోని భగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడం వల్ల సుమారు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ప్రజల ప్రాణాలకు కలుషిత వ్యర్థాలతో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలేదనని గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 2010లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను మానవ హక్కుల్లో అంతర్భాగంగా గుర్తించింది. కానీ నిర్లక్ష్యంలో తేలియాడుతున్న అధికార యంత్రాంగం కారణంగా వ్యక్తిగత, గృహావసరాలకు తగినంత మంచినీటిని నిరం తరం పొందే హక్కు జన భారతానికి ఉన్నా లేనట్లుగానే అనిపిస్తున్నది. వరుసగా ఎనిమిదేళ్లపాటు దేశంలోనే శుభ్రమైన నగరంగా పురస్కారాలు పొందిన ఇండోర్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే.. చెత్త, మురుగునీటికి ఆవాసాలుగా పేరు పడ్డ హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి, తదితర నగరాల పరిస్థితి ఏమిటనేది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.ఏటా 3.77 కోట్ల మంది భారతీయులు కలుషిత నీళ్లలో నుంచి పురుడు పోసుకునే జబ్బుల బారినపడుతున్నారు. 15 లక్షల మంది పిల్లలు డయేరియాతో చనిపోతున్నారు. జల కాలుష్యంతో ప్రజల అనారోగ్యం దెబ్బతింటుండడంతో దేశం ఏడాదికి 7.3 కోట్ల పనిదినాలను నష్టపోతుంది. దానివల్ల భారత్‌కు సంవత్సరానికి 60 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నేటికీ అందరికీ కనీసం విద్య, వైద్యం అందుబాటులో లేదు. అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది. ఇక మహిళల్లో బహు తక్కువ అక్షరాస్యత ఉన్న మాట వాస్తవం.దేశంలో చాలా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ 'లిక్కర్ కిక్' పైనే ఆధారపడి ఉండడం చాలా దురదృష్టకరమైన విషయం. ఏ ప్రభుత్వాలైన ఆ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవాలి. కానీ మన ప్రభుత్వాలు ముఖ్యంగా పండగ వేళల్లో, ప్రత్యేక రోజుల్లో మద్యం ఎక్కువగా ఉత్పత్తి చేయడంతో పాటు ఆ మద్యాన్ని బాగా సేవించి, ప్రభుత్వాలకు ఆదాయం పెరగడానికి వీలుగా టైం పొడిగింపు ద్వారా ఎక్కువ మంది తాగుబోతులును తయారు చేసే ప్రయత్నం జరుగుతున్నది. తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దేశం అభివృద్ధి, ఔన్నత్యం ఆ దేశ ప్రజల నైపుణ్యాలపైన ఆధారపడి ఉంటుంది.. ఉత్పత్తి రంగంలో, సేవా రం గాల్లో ప్రజలు పాలుపంచుకోవడం ద్వారా దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుంది... మన పాలకులు కలలు కంటున్న వికసిత్ భారత్ సాధ్యం కావాలంటే, ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చుకోవడానికి అవసరమైన విద్యను అందించాలి.. వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వలసలు తగ్గించాలి.. ఓటు బ్యాంకు రాజకీయాలు మానాలి. ఎప్పుడూ ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలుపై ఆధారపడి బతికే జీవితాల నుంచి బయట పడేందుకు చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వాలు ప్రజల జీవన స్థాయి మెరుగు పరిచే ఆశయాలను రూపొందించుకుని, ప్రతీ నూతన సంవత్సరం నూతన విధానాలు ద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి కొత్త కొత్త ప్రాజెక్టులు రూపొందించి వాటిని అమలు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే కలుషిత వ్యర్థాలకు చెక్ పెట్టే ప్రయత్నం జరగాలి. అదే సమయంలో ప్రజలు కూడా ప్రభుత్వాలు ఎలా పనిచేస్తున్నా యో, ఏ లక్ష్యం కోసం తహతహలాడుతున్నారో అర్థం చేసుకోవాలి. ప్రఖ్యాత రష్యా నాయకుడు లెనిన్ చెప్పినట్లు 'పాలకుల వ్యూహాలు గ్రహించలేనంత వరకు ప్రజలు మోసపోతూనే ఉంటారు' అనే విషయం ఇకనైనా మన ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలను రకరకాల కార్యక్రమాలు ద్వారా మభ్యపెడుతున్న ప్రభుత్వాలకు తగిన రీతి లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి. నేటి పాలకులకు, ప్రభుత్వాలకు తగిన రీతిలో ప్రజలు గుణపాఠం నేర్పడమే మన గురుతర బాధ్యత అని ప్రజలు, జెన్ జెడ్ యువ త గ్రహించాలి.




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హనుమకొండ జిల్లా ప్రఖ్యాత ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. అసెంబ్లీ ఛాంబర్‌లో మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆలయ పూజారులతో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం అందించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి.

# రూ. 200 కోట్లతో మేడారం ఆధునీకరణ

## 200 సంవత్సరాలు నిలిచేలా రాతి కట్టడాలు

## కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- గిరిజన, గిరిజనేతరుల ఆరాధ్యదైవాలైన సమ్మక సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్ల రూపాయిలకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికీ దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం శాసనమండలిలో ఈ మేరకు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ .. కనీసం 200 సంవత్సరాలకు పైగా నిలిచేలా రాతి కట్టడాలతో ఆధునీకరణపనులు చేపట్టామని వివరించారు. ఈ మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్లడించారు. ఈనెల 29 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ మేడారం జాతర, ఏర్పాట్లు, ఆధునీకరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, ఈ ములుగు నియోజకవర్గ ప్రతినిధి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి పలు మార్లు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈనెల 18 వ తేదీన మేడారం ఆధునీకరణ పనులు ప్రారంభించేందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో సహా శాసనసభ, శాసన మండలి సభ్యులను, మంత్రులు, స్పీకర్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# ఖమ్మం బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరిక.








**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**.ఖమ్మం కార్పోరేషన్ కు చెందిన ఐదుగురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు సోమవారం నాడు గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పొరేటర్లులలో గోళ్ళ చంద్రకళ 25వ డివిజన్, దోనవన్ సరస్వతి 32 వ డివిజన్ , దాదే అమృతమ్మ 40వ డివిజన్, చిరుమామిళ్ల లక్ష్మి 12వ డివిజన్ మోతారపు శ్రావణి 55వ డివిజన్ లు ఉన్నారు..వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

## విక్రయించినా, నిల్వ చేసినా క్రిమినల్ కేసులు

## హైదరాబాద్ సీపీ సజ్జనర్

సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు, వాడకంపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు. పక్షుల స్వేచ్ఛకు, అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా, నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చైనీస్ మాంజా నియంత్రణ, తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయి అధికారులకు సీపీ సజ్జనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ, అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని హితవు పలికారు. చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని, ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ, విక్రయం, నిల్వ, వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించిందని గుర్తుచేశారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు నగరవ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు. నగరంలోని అన్ని జోన్లలోని కైట్స్ విక్రయ కేంద్రాలు, చిన్న కిరాణా దుకాణాలు, అనుమానిత గోదాములపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. కేవలం విక్రయదారులే కాకుండా, ఇతర రా(ష్టాల నుంచి నగరానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు, పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని, వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సీపీ సజ్జనర్ విజ్ఞప్తి చేశారు. చైనీస్ మాంజాలో ప్లాస్టిక్, ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని, దీనివల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు, పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని వివరించారు. అంతేకాకుండా, ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దయచేసి తల్లిదండ్రులు తమ పిల్లలకు సంప్రదాయ నూలు దారాలను మాత్రమే ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.నగర పౌరులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సీపీ పిలుపునిచ్చారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ +91 9490616555 గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.



## హెూప్ ఆఫ్ ది నేషన్ గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నసిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జనవరి 5 అసెంబ్లీ లోని తన ఛాంబర్ లో పాత్రికేయుడు దొమ్మాట వెంకటేష్ రాహుల్ గాంధీ సామాజిక న్యాయ తత్వం ... కార్యాచరణ పై రాసినహెూప్ ఫ్ ఆఫ్ ది నేషన్ c గ్రంథాన్ని సోమవారం ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి. చిత్రం లో ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి , గ్రంథ రచయిత దొమ్మాట వెంకటేష్ , సీనియర్ పాత్రికేయులు కడెంపల్లి వేణుగోపాల్ గౌడ్ , అంబటి సురేంద్రరాజు తదితరులు ఉన్నారు.

## అన్నదాతకు విద్యుత్ వెలుగులు.. వ్యవస్థలో సమూల మార్పులు!

**శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకట**

**మూడేళ్లలో 3.44 లక్షల వ్యవసాయ కనెక్షన్ల మంజూరు**

**రంగంలోకి విద్యుత్ అంబులెన్స్‌లు.. 1912కు ఫోన్ చేస్తే చాలు పరిష్కారం**

**ప్రజా బాట ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం**



రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని పటిష్టం చేస్తూ, రైతులకు మరియు సామాన్య ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. సోమవారం శాసనమండలిలో నబ్ఖఅశీఅ ప్త్రశీబతీ లో విద్యుత్ శాఖపై జరిగిన చర్చకు ఆయన సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూనే, ఆధునిక సాంకేతికతతో విద్యుత్ శాఖను ప్రజల ముంగిటకే తీసుకెళ్తున్నామని ఆయన వివరించారు. 2022 జనవరి నుంచి 2025 డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ఏకంగా 3,44,462 మంది రైతులకు కొత్త విద్యుత్ కనెక్షన్లు కల్పించినట్లు తెలిపారు. కనెక్టెడ్ లోడ్ కనెక్ష న్ల అనుగుణంగా 75,686 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. సీనియారిటీని ప్రాతిపదికన తీసుకుని ఎక్కడా వివక్ష లేకుండా కనెక్షన్లు ఇస్తున్నామని, మరో 9,700 మంది రైతులకు లైన్ పనులు పూర్తి కాగానే ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గడిచిన రెండేళ్లలో (2024, 2025) దాదాపు 2 లక్షల అదనపు కనెక్షన్లు ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

అంబులెన్స్ తరహాలో విద్యుత్ సేవలువిద్యుత్ అంతరాయం కలిగితే గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, c108c తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, థర్మల్ విజన్ కెమెరాలు, సేఫ్టీ గేర్ బాక్సులతో కూడిన వాహనం క్షేత్రస్థాయికి చేరుకుంటుందని తెలిపారు. ఈ వాహనంలో ఒక ఇంజనీర్ మరియు ఇద్దరు సిబ్బంది ఉండి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరిస్తారని వివరించారు.ట్రాన్స్‌ఫార్మర్లు,

స్తంభాలు, వైర్ల కొరత లేదురాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు లేదా వైర్ల కొరత లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. cప్రజా బాటc కార్యక్రమంలో అధికారులు వారానికి మూడు రోజులు పొలాల్లోనే ఉండి వంగిన స్తంభాలను, వేలాడుతున్న తీగలను సరిచేస్తున్నారని చెప్పారు. సభ్యులు ఏదైనా సమస్యను లిఖితపూర్వకంగా తన దృష్టికి తెస్తే, కేవలం 24 గంటల్లోనే పరిష్కరిస్తామని సభలో ధీమా వ్యక్తం చేశారు.

## హౌసింగ్ బోర్డు ఎల్ ఐజి ఫ్లాట్లకు భారీ డిమాండ్

**గచ్చిబౌలిలో లోని 111 ఫ్లాట్లకు 2685 దరఖాస్తులు,**

**ఫ్లాట్ల కేటాయింపునకు మంగళవారం (6 వ తేదీ) లాటరీ నిర్వహణ**

**యూట్యూబ్ ఇతర మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం**

**– స్థలాభావం రీత్యా లాటరీ కేంద్రంలోకి ప్రజలకు నో ఎంట్రీ హౌసింగ్ బోర్డు ప్రకటన**

హైదరాబాద్ , జనవరి 5అల్పాదాయ (ఎల్ ఐ జి ) వర్గాల కోసం సింగ్ బోర్డు ప్రత్యేకంగా కేటాయించిన వివిధ ప్రాంతాల్లోని ఫ్లాట్ల (ఖీశ్రీఖం) కొనుగోలుకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. హైదరాబాద్ , వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించిన ఫ్లాట్లను ఎల్ ఐ జి వర్గాలకు (6 లక్షల వార్షికాదాయం ఉన్న ప్రజల కోసం) విక్రయించడానికి, ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ హౌసింగ్ బోర్డు డిసెంబ ర్ 16 వ తేదీననోటిఫికేషన్ ఇచ్చింది. 3 వ తేదీ సాయంత్రం వరకు మొత్తం 3.096 దరఖాస్తులు వచ్చాయి. ఒక్క హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని వివిధ అపార్ట్ మెంట్ లలో ఉన్న 111 ఫ్లాట్ల కోసం 2685 దరఖాస్తులు వచ్చాయి. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రాజెక్టులోని ఫ్లాట్ల కూడా 388 దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఖమ్మం లోని ఫ్లాట్లకు దరఖాస్తుల స్వీకరణ తేదీని 8 వ తేదీ వరకు పొడిగించారు. వీటికి సంబంధించిన లాటరీ ప్రక్రయను పూర్తి పాదర్శకంగా నిర్వహించడానికి హౌసింగ్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. 6 వ తేదీన హైదరాబాద్, 8 వ తేదీన వరంగల్ , 10 వ తేదీన ఖమ్మం ప్రాంతంలోని ఫ్లాట్ల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని హౌసింగ్ బోర్డు ప్రజా సంబంధాల అధికారి (పిఆర్ ఓ) వి.వాసు ఒక ప్రకటనలో తెలిపారు.గచ్చిబౌలిలో లాటరీ నిర్వహణ ప్రత్యక్ష ప్రసారం - కేంద్రంలోకి ప్రజలకు నో ఎంట్రీహైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని నిర్మిత కేంద్ర వద్ద ముందుగా ప్రకటించినట్లుగానే జనవరి 6 వ తేదీన మంగళవారం నాడు ఉదయం , మధ్యాహ్నం రెండు విడతల్లో నిర్వహించున్నారు. ఉదయం పూట రాంకీ ప్రాజ క్టులోని 76 ఫ్లాట్లకు, మధ్యాహ్నం వసంత ప్రాజెక్టు లోని 35 ఫ్లాట్లకు ఈ లాటరీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఫ్లాట్ల కొనుగోలుకు భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో, దరఖాస్తు దారులు, లాటరీ ప్రక్రియ చూడటానికి రావద్దనీ, ఈ ప్రక్రయ మొత్తం ఆన్ లైన్ లోనూ, యూట్యూబ్ తదితర మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లుగా హౌసింగ్ బోర్డు పిఆ ర్ ఒ ఒక ప్రకటనలో తెలిపారు. అనూహ్యంగా, ఒక్కో ఫ్లాట్ కు సగటున 25 మంది వరకు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి లాటరీ నిర్వహించే ప్రాంగణంలోని స్థలాభావం,భద్రతా కారణాల రీత్యా లాటరీ ప్రక్రియ కు ప్రజలను అనుమతించబోవడం లేదని పిఆర్ వో వాసు తెలిపారు. అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించే లాటరీ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేయడం తోపాటు, ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డు కూడా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతే కాకుండా నిర్మిత కేంద్ర ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన (స్క్రీన్ల ద్వారా లాటరీ నిర్వహణ ను చూడవచ్చని వివరించారు.దరఖాస్తులు దారులు లాటరీ ప్రక్రియను https://www.youtube.com/live/gCBIRWz8qt0 యూట్యాబ్ లింక్ ద్వారాను ఇతరత్రా మాద్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడవచ్చని , ఈలాటరీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు దరఖాస్తు దారులు సహకరించాలని ఆయ.న విజ్ఞప్తి చేశారు.

## మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.వి శ్యాంబాబు

తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ, పెండేకల్లు ఆర్ఎస్,నునుసురాళ్ళ, నల్లగుండ్ల గ్రామాల యందు పలు అభివృద్ధి పనులను పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు సోమవారం రోజున ప్రారంభించారు. ముందుగా రామ కొండ గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పెండేకల్ ఆర్.ఎస్ గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెండేకల్ ఆర్ఎస్ నందు వికసిత్ భారత్ జీ రాం జీ పథకంలో భాగంగా అధికారుల ఆధ్వర్యంలో 125 రోజుల ఉపాధి హామీ దినాల పోస్టర్ ను విడుదల చేసి గ్రామ సభను నిర్వహించారు.అనంతరం నునుసురాళ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కోసం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆయన ప్రారంభించారు.చివరిగా నల్లగుండ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కొరకు ఇంటింటికి వేసిన త్రాగునీటి కొళాయి లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ రామచంద్ర రెడ్డి,ఏపీడి లక్ష్మన్న,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,ఏపీవో హేమ సుందర్,సర్పంచ్ హారిక,సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి, మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి,ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, మాజీ సర్పంచ్ మసాలా శీను,డాక్టర్ చంద్ర,జనసేన రాజశేఖర్, రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,మాజీ ఎంపీపీ గురు స్వామి, బర్మ వీరేష్, జొన్నగిరి కృష్ణ,నల్లగుండ్ల రవి,నునుసరాల్ల రామాంజనేయులు, టి.ఏ లు,రూరల్ సీఏ పులి శేఖర్,తుగ్గలి జొన్నగిరి ఎస్సైలు నరేష్,మల్లికార్జున, పోలీస్ సిబ్బంది, తదితర కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసు స్టేషన్ లో యువకుడి ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ గచ్చిబౌలి పోలిస్ స్టేషన్ ముందు పవన్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నంచాడు. పోలీసులు పవన్ ను కోండాపుర్ హస్పటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కోండాపుర్ హస్పటల్ నుంచి గాంధీకి తరలించారు. గచ్చిబౌలి గోపన్ పల్లి ఎన్టీఆర్ నగరంలో పవన్ నివాసం ఉంటున్నాడు. చిట్టి విషయంలో పవన్ అతని స్నేహితుడు మధ్య గోడవ జరిగింది. గోడవ కారణంగా పవన్ అతని స్నేహితుడు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రూపాయిలో పావలా ఆంధ్రకే

విజయవాడ, జనవరి 5, ఏపీ ప్రభుత్వం పనితీరు ప్రస్తావన జాతీయస్థాయిలో మరోసారి చర్చకు వచ్చింది. పెట్టుబడులను ఆకర్షించడంలో ముందు వరుసలో నిలిచిన ఏపీ జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే ప్రముఖ మేగజైన్ ఫోర్బ్స్ తన బిజినెస్ ఎడిషన్ లో దీనిని ప్రచురించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపీ పెట్టుబడులను ఆకర్షించింది. 2025 ఏప్రిల్ ? డిసెంబర్ వరకు భారతదేశ వ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో పావలా శాతం ఏపీనే రాబట్టుకుందంటే ఏ స్థాయిలో వృద్ధి సాధించిందో అర్థం చేసుకోవచ్చు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మ్యాగజైన్ ప్రత్యేక కథనం ప్రచురించడం విశేషం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ డేటా ఆధారంగా ఈ కథనం ఉంది.వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పెట్టుబడులకు అనువైన ప్రాంతం కాదు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైనవిగా భావిస్తారు పారిశ్రామికవేత్తలు. ఆపై పెద్ద రాష్ట్రం గా ఉత్తరప్రదేశ్ ఉంది. కానీ ఏపీ ప్రభుత్వం రాయితీలు కల్పించడం, పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇవ్వడంతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిరంతరం పెట్టుబడుల కోసం అన్వేషిస్తున్నారు.. విదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిశారు. దావోస్ ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు హాజరయ్యారు. విశాఖలో ప్రభుత్వమే నేరుగా పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇవన్నీ సత్ఫలితాలు ఇవ్వడంతోనే ఏపీ ఈ ఘనత సాధించింది.గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు దేశవ్యాప్తంగా రూ. 26.6 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు జరిగాయి. ఇందులో 25.3% వాటాను ఏపీ దక్కించుకుంది. తరువాత స్థానంలో ఒడిస్సా 13.1% పెట్టుబడులను ఆకర్షించగలిగింది. దేశానికి ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబై మహారాష్ట్ర 12.8% పెట్టుబడులను దక్కించుకుంది. దేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడుల్లో సగానికి పైగా అంటే 51.2% వాటాలను ఈ మూడు రాష్ట్రాలే ఆకర్షించాయి. అందులో 25% వాటా ఏపీకే రావడం గమనార్హం.దీనిపై ఏపీ సీఎం చంద్రబాబుస్పందించారు. పెట్టుబడుల విషయంలో ఏపీ అగ్రస్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సైతం హర్షం వ్యక్తం చేశారు. ఆ ఇద్దరు ప్రయత్నాలతోనే ఏపీ ఈ ఘనత సాధించిందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. వైసిపి హయాంలో పరిశ్రమలు రాలేదన్న విమర్శ ఉంది. ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో కూటమి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇచ్చినట్లు కనిపిస్తున్నాయి. మొత్తానికి రాజకీయంగా కూడా కూటమి ప్రభుత్వానికి ఇది గొప్ప అంశంగానే చెప్పవచ్చు.

# కొణతాల... ఎందుకిలా...

విశాఖపట్టణం, జనవరి 5, జనసేన నేత కొణతాల రామకృష్ణ పదవిలో లేనప్పుడు ఉత్తరాంధ్ర సమస్యలపై ఉద్యమించేవారు. నిత్యం జనం నోళ్లలో నానేవారు. కొణతాల దాదాపు దశాబ్దకాలం పైగానే ఎలాంటి పదవి లేకున్నా నిత్యం జనంలో ఉండేవారు. కానీ ఎమ్మెల్యే అయిన తర్వాత పూర్తిగా మౌనాన్ని ఆశ్రయించారు. కొణతాల రామకృష్ణ కు నిజాయితీపరుడని పేరుంది. ఆయన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేదు. పార్టీలు మారారన్న విమర్శలు తప్పించి ఆయనపై ఎలాంటి కళంకం పడలేదు. ఉత్తరాంధ్రలో సీనియర్, సిన్సియర్ నేతగా కొణతాల రామకృష్ణకు పేరుంది. అలాంటి కొణతాల రామకృష్ణ మొన్నటి ఎన్నికల్లో జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాత్రం పెద్దగా ఉత్తరాంధ్ర సమస్యలపై స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో సీనియర్ నేత కొణతాల రామకృష్ణ దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మచ్చలేని నేతగా గుర్తింపు ఉంది. వివాదాలకు దూరంగా ఉంటారు. కేవలం ఉత్తరాంధ్రకే పరిమితమై ఆ ప్రాంత సమస్యలనే ఎక్కువగా పట్టించుకుంటారు. నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ఉన్నా ఆయన గెలిచింది మాత్రం మూడు సార్లు మాత్రమే. 1989, 1991 లో కాంగ్రెస్ నుంచి అనకాపల్లి పార్లమెంటుకు పోటీ చేసి విజయం సాధించారు. 2004లో అనకాపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి మరొకసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. తిరిగి 2024 ఎన్నికల్లో ఆయన మరోసారి అనకాపల్లి నుంచి విజయం సాధించారు. కొణతాల రామకృష్ణ రాజకీయ జీవితంలో గెలుపు కంటే ఓటములే ఎక్కువ.కాంగ్రెస్, వైసీపీలో చేరి బయటకు వచ్చిన కొణతాల రామకృష్ణ జనసేనలో చేరారు. 2023 ఎన్నిలకు ముందు కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరారు. అనకాపల్లి శాసనసభ సీటును సాధించుకున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయినా తన పని తాను చేసుకుపోతున్నారు. కొణతాల రామకృష్ణ పూర్తిగా తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. వైఎస్ మంత్రివర్గంలో పనిచేసిన కొణతాల రామకృష్ణ తనకు అదృష్టం మరోసారి వరిస్తుందని భావించినా దక్కలేదు. అయితే కొణతాల రామకృష్ణ మాత్రం ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనపై ఉన్న నమ్మకం ప్రజల్లో సన్నగిల్లుతుందని అంటున్నారు.

ఉత్తరాంధ్రలో పేరుకపోయిన సమస్యలను ప్రస్తావించకుండా కొణతాల రామకృష్ణ తప్పించుకుతిరుగుతున్నారన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. మరి కొణతాల రామకృష్ణ ఎందుకు ఇలా మారిపోయారన్నది ఆయన అనుచరులకు కూడా అర్థం కాకుండా ఉంది.

# కనిపించని టెన్షన్ లో పయ్యావుల...

అనంతపురం, జనవరి 5, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయనకు ఆర్థిక శాఖ అప్పగించడంతో పెద్దగా బయట కనపించడం లేదు. అలాగే విపక్షాల విమర్శలపై కూడా పయ్యావుల కేశవ్ పెద్దగా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రతి నెల మొదటి తారీఖు వచ్చే సరికి రుణాలు తీసుకు వచ్చే బాధ్యతతో పాటు అనేక రకాలమైన వత్తిళ్లతో ఆయన కొంత పాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అందుకే పయ్యావుల కేశవ్ పెద్దగా గతంలో మాదిరిగా యాక్టివ్ గా లేరని అంటున్నారు. పయ్యావుల తాను చూసే శాఖకు తాను తగిన న్యాయం చేయలేకపోతున్నానన్న ఆవేదనను కూడా సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కేశవ్ తెలుగుదేశం పార్టీలో ఓ సీనియర్ లీడర్. దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోను పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఓడిపోతుంటే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. పయ్యావుల పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 2004, 2009 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు ఆయన 1999, 2014లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయారు. 2014లో ఓడిపోయినా ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు పయ్యావుల కేశవ్ గొంతు బలంగా వినిపించేది. ఆయన పీఏసీ ఛైర్మన్ గా ఉండి కూడా 2019 లో తన గళాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినిపించడంలో ఎక్కడా తగ్గలేదు. 2024 లో ఆయన గెలిచి.. పార్టీ గెలవడంతో చంద్రబాబు నాయుడు కీలకమైన ఆర్థిక శాఖను పయ్యావుల కేశవ్ కు అప్పగించారు.పయ్యావుల కేశవ్ కు పద్దుల టెన్షన్ ఎక్కువగా ఉంది. ఈసారి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి సమానంగా తీసుకెళుతున్నారు. దీంతో రెండింటికీ నిధుల సర్దుబాటుకే సమయం సరిపోతుంది. ఎక్కువ సార్లు పయ్యావుల కేశవ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతో పాటు రుణాలకు సంబంధించిన అనుమతులు కూడా పొందాల్సి ఉంటుంది. ఒకవైపు చంద్రబాబు, లోకేశ్ లు ఢిల్లీ వెళ్లి నిధుల కోసం తిరుగుతున్నా, పయ్యావుల కేశవ్ పై ఆర్థిక మంత్రిగా బాధ్యత ఉండటంతో ఆయన ఎక్కువ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. పయ్యావుల అధికారంలో ఉన్నప్పుడు కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే యాక్టివ్ గా ఉన్నారన్నది పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. పయ్యావుల పద్దుల టెన్షన్ ఈ టెర్మ్ అంతా కొనసాగే అవకాశముంది. అందుకే చంద్రబాబు కూడా పయ్యావుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వినికిడి.

# కాంగ్రెస్ లో వైసీపీ నేతలు..

విజయవాడ, జనవరి 5, ఏపీ కాంగ్రెస్ పై దృష్టి పెట్టింది అధినాయకత్వం. రాష్ట్రంలో ఎలా బలపడాలి అన్నదానిపై ఫుల్ ఫోకస్ చేసింది. దూరమైన వర్గాలను దరి చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. జాతీయస్థాయిలో ప్రతి రాష్ట్రంలో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ పార్టీ మేధోమధనం చేస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కాపులకు పగ్గాలు అందిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకోగలదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలకు పార్టీ పగ్గాలు అందించినా.. పెద్దగా వర్కౌట్ కాలేదు. ఆ సామాజిక వర్గంలో ఎంత మాత్రం మార్పు లేదు.ప్రస్తుతం కాపు సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి కూటమి వైపు ఉన్నారు. అయితే కాపుల ఓటు బ్యాంకు ఎప్పుడు స్థిరంగా ఉండదు. పరిస్థితులకు తగ్గట్టు మారుతూ ఉంటుంది. కమ్మ సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి వైపు ఉంటారు. ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీలు చెరో పార్టీల వైపు ఉంటారు. ఇప్పుడు గాని కాపులను ఆకర్షిస్తే.. వచ్చే ఎన్నికల నాటికి ఉనికి చాటుకోవచ్చు అన్నది కాంగ్రెస్ ఆలోచన. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొత్తుకు ముందుకు రావచ్చు అన్నది కూడా ఒక అంచనా. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ లైన్లోకి రావాలి. అది జరగాలంటే షర్మిల నాయకత్వ మార్పు కావాలి. ఆపై ఏదో ఒక సామాజిక వర్గ బలం కాంగ్రెస్కు ఉండాలి.గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది కాపు నేతలకు ఢిల్లీ నుంచి ఫోన్లు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీ బాధ్యతలను అంతర్గతంగా కాంగ్రెస్ అధినాయకుల్లో ఒకరైన ప్రియాంక గాంధీ చూస్తున్నట్లు సమాచారం. ఆమె నేరుగా కొంతమంది కాపు నాయకులకు నేరుగా ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు టిడిపిలో ఉండి.. గుర్తింపు లేని నాయకులను కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసినట్లు సమాచారం. అయితే ఇందులో చాలామంది నేతలు కొద్దిరోజులు ఆలోచించుకుని చెబుతామని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కొక్కరు కాకుండా.. గుంప గుత్తిగా ఒకేసారి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కొందరు నేతలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. అది కూడా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అడుగులు వేసేందుకు సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.అయితే కాపు నేతల్లో చరిష్మ ఉన్న వారికి పార్టీ పగ్గాలు అందించాలని భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రముఖంగా వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణ పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. కానీ యాక్టివ్ గా లేరు. నామినేటెడ్ పదవి కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీలోకి వస్తే రాష్ట్ర పగ్గాలు అందిస్తామని ప్రియాంక గాంధీ నేరుగా చెప్పినట్లు సమాచారం. ఈ విషయంలో ఓ మాజీ ఎంపీ అనుసంధాన పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే కాపు నేతలు ఓ డజను మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ అందుకు కొంత సమయం తీసుకోవాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో ఏపీలో పొత్తుల ద్వారా అయినా.. ఓట్లతోపాటు సీట్లు పెంచుకోవాలని చూస్తోంది కాంగ్రెస్. మరి ఆ పార్టీ ప్రయత్నాలు వర్కౌట్ అవుతాయా? లేదా? అన్నది చూడాలి.

# ఆ నియోజకవర్గాల్లో ఫోకస్

విజయవాడ,, జనవరి 5 వైసీపీ అధినేత వైఎస్ జగన్ త్వరలో కొన్ని జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించారని తెలిసింది. ముఖ్యంగా 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయిన తర్వాత వైసీపీని వీడి వెళ్లిన నియోజకవర్గాల్లో ఆయన పర్యటించే అవకాశాలున్నాయి. ఇందుకోసం తేదీలు ఖరారు చేయాలని పార్టీ సీనియర్ నేతలను జగన్ ఆదేశించినట్లు తెలిసింది. ముఖ్యంగా 2024 లో ఓటమి తర్వాత కీలక నేతలు పార్టీని వీడారు. అందుకోసం తొలుత ఆ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముందుగా ఎక్కడి నుంచి జగన్ తన నియోజకవర్గాల పర్యటన ప్రారంభిస్తారన్నది త్వరలోనే పార్టీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశముందని సమాచారం.తొలిదశలో పార్టీ మారిన నియోజకవర్గాలతో పాటు రెండో విడతలో అక్రమంగా కేసులు బనాయించి జైలు శిక్ష అనుభవించి వచ్చిన వైసీపీ నేతల నియోజకవర్గాలకు జగన్ వెళ్లే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇందుకోసం తేదీలను ఖరారు చేయాలని కోరినట్లు తెలిసింది. ముందుగా జగ్గయ్య పేట నుంచి జగన్ పర్యటన ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిసింది. జగ్గయ్య పేట నియోజకవర్గం నుంచి సామినేని ఉదయ భాను పార్టీ మారిన నేపథ్యంలో అక్కడి నుంచి ఆయన తన పర్యటన ప్రారంభిస్తారంటున్నారు. తర్వాత పొన్నూరు నియోజకవర్గానికి, ఆ తర్వాత ఒంగోలు నియోజకవర్గాన్ని పర్యటించాలని నిర్ణయించినట్లు సమాచారం. అలాగే ఏలూరు, భీమవరం నియోజకవర్గాల్లో కూడా జగన్ పర్యటించే ఛాన్స్ ఉంది.తర్వాత అక్రమంగా కేసులు ఎదుర్కొన్న నేతలకు చెందిన నియోజకవర్గాల్లో జగన్ రెండో విడత పర్యటించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా మైలవరం నియోజకవర్గంలో పర్యటిస్తారంటున్నారు. అలాగే గన్నవరం నియోజకవర్గంలోనూ సభ పెట్టాలని యోచిస్తున్నారు. దీంతో పాటు సర్వే పల్లి నియోజకవర్గానికి ఆయన వెళతారని తెలిసింది. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలోనూ జగన్ పర్యటన ఉంటుందని అంటున్నారు. చివరిగా మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిసింది. జోగి రమేష్, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్థన్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వివిధ కేసుల్లో అక్రమంగా అరెస్టయిన నేపథ్యంలో ఈ నియోజకవర్గాల్లో పర్యటించాలని డిసైడ్ చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం అందింది.

# 50 నియోజకవర్గాల్లో హైకమాండ్‌కు ట్రబుల్స్

విజయవాడ,, జనవరి 5, వైసీపీలో డిఫరెంట్ సినారియో. కొందరు లీడర్లు సైలెంట్ మోడ్‌లో ఉంటే.. మరికొందరు ఇప్పటి నుంచే టికెట్ రేసులో రచ్చకెక్కుతున్నారు. డబుల్స్‌తో.. వైసీపీ హైకమాండ్‌కు ట్రబుల్స్ తప్పట్లేదు. ఈ సమస్య పెద్దగానే ఉంది.. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతల మధ్య పోటీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తుంది. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 50 నియోజకర్గాల కుంపట్లు.. వైసీపీ పెద్దలకు తలనొప్పిగా మారాయట. వర్గపోరుకు జగన్ ఎలా చెక్ పెట్టబోతున్నారు? నేతలకు సీట్లు ఎలా అడ్జస్ట్ చేయబోతున్నారు?గతమంతా ఓ లెక్క. 2024 నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఉంది వైసీపీ పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి ఫ్యాన్ పార్టీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. ఓవైపు సైలెంట్ అయిన నియోజకవర్గ ఇంచార్జ్‌లు.. మరోవైపు అయోమయంలో క్యాడర్..యాక్టీవ్‌గా లేని అధిష్టానం అన్నట్లుగా..అంతా గజిబిజి గందరగోళం అన్నట్లుగా ఉందట సీన్. ఇది చాలదన్నట్లు..అసలే ప్రతిపక్షంలో ఉన్నామంటే..చాలా నియోజకవర్గాల్లో వర్గపోరు హెడెక్‌గా మారిందట.

50 నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు..కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు.. తాము రేసులో ఉన్నామని చెప్పుకునేందుకు నేతలు ఆరాటపడుతున్నారట. పోటాపోటీగా యాక్టివిటీ చేస్తూ..క్యాడర్‌ను డైలమాలో పడేస్తున్నారట. దాదాపు 50 నియోజకవర్గాల్లో నేతల ఆధిపత్య పోరు హైకమాండ్‌కు తలనొప్పులు తెచ్చి పెడుతోందట.2024 ఎన్నికలకు ముందు భారీగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చేశారు జగన్. ఆ మార్పులతో వైసీపీ అనుకున్న రిజల్ట్ సాధించకపోగా..వ్యతిరేక ఫలితాలు చవి చూడాల్సి వచ్చింది. ఆ మార్పులతో ఇప్పటికీ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. వారి మధ్య పోటీని కంట్రోల్ చేయడానికి డీలిమిటేషన్ అస్త్రం తీసుకొస్తున్నారు అధినేత జగన్.ఏపీలో నియోజకవర్గాల పెంపుపై ఆశావహులు చాలానే ఆశలు పెట్టుకున్నారు. ఇక వైసీపీలో అయితే ఆ లిస్ట్ చాలానే ఉంది. చాలా వరకు నియోజకవర్గాల్లో ఇద్దరు నేతలు..కొన్నిచోట్ల ముగ్గురు లీడర్లు పోటీ పడుతున్నారు. ఇంచార్జ్ ఒకరికి మాత్రమే అవకాశం ఉన్నా..మిగిలిన వాళు సెకండ్ పవర్ సెంటర్‌గా తయారవుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్, నియోజకవర్గ స్థాయి నుంచి మండల, గ్రామస్థాయి నేతలు ఎటూ తేల్చుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. లీడర్ల టికెట్ ఫైట్‌తో వైసీపీలో రాజకీయ రచ్చకు రోడ్డెక్కుతోంది.2024 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల ఇంచార్జులను పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు జగన్. దీంతో చాలామందికి పోటీకి అవకాశం లేకుండా పోయింది. కొత్త వారికి అవకాశాలు వచ్చాయి. కొందరికి స్థాన చలనాలు కలిగాయి. అయితే ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు ఆ మార్పులే తలనొప్పిగా మారాయి. పాత కొత్త ఇంచార్జ్‌లు ఒకే నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారు. వీరికి తోడు కొత్తగా పోటీ చేయ్యాలనుకునే వారు యాడ్ అవుతున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జ్ కోసం ద్విముఖ త్రిముఖ పోటీ నడుస్తుంది.ఒకరు ఫిర్యాదులు, పైచేయి సాధించడం కోసం చేస్తున్న ఫీట్లు చూస్తూ పార్టీ క్యాడర్ ఎవరివైపు నడవాలో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు, పంచాయితీలు తాడేపల్లికి ఎక్కువగా వస్తున్నాయట. అయితే వీటిపై అధినేత జగన్ నేరుగా నేతలను పిలిపించి మాట్లాడుతున్నారట. ఎక్కడెక్కడైతే ఇద్దరు, ముగ్గురు నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారో..వాళ్లందరిపైనా డీలిమిటేషన్ అస్త్రం వాడుతున్నారట జగన్. విభేదాలతో మొదటికే మోసం వస్తుందని.. కలిసి పని చేసి పార్టీని బలోపేతం చెయాలని కోరుతున్నారట.కొత్తగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయి.. అందరికీ అవకాశాలు వస్తాయని భరోసా కల్పిస్తున్నారట జగన్. ఇప్పట్లో నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చే ఆలోచన తనకు లేదని..విభేదాలు పెట్టుకుంటే క్యాడర్ ఇబ్బంది పడతారని లీడర్లకు దిశానిర్దేశం చేస్తున్నారట.

ఇక మహిళలకు సీట్లు పెరుగుతాయని.. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని క్లాస్ తీసుకుంటున్నారట జగన్. డీలిమిషన్ అయితే సరే కాకపోతే ఈ డబుల్స్‌తో వస్తున్న ట్రబుల్స్‌ను ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్

విజయవాడ, జనవరి 5, తెలంగాణలో లోకల్ ఫైట్ అయిపోయింది. నెక్ట్స్ ఏపీలో స్థానిక సమరానికి సమయం ఆసన్నమైందన్న టాక్ వినిపించింది. దీంతో ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అయింది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేశాయికానీ ఏపీలో పంచాయతీ పోరుకు ఇంకా టైమ్ పట్టబోతోందట.ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. సరిగ్గా ఇదే టైమ్‌లో లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక సమరంపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్న టాక్ వినిపించింది.. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందని కూడా ప్రచారం జరిగింది.స్టేట్ ఈసీ రివ్యూలు కూడా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఆసక్తిని పెంచేశాయి. కట్ చేస్తే ఏపీలో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికల పోరు జరిగే అవకాశం కనిపించడం లేదంటున్నారు. గడువుకంటే ముందే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం భావించినా, కొన్ని కారణాల వల్ల ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదట.పంచాయతీల పునర్విభజన, విలీనం పూర్తికాకపోవడం ఎన్నికల నిర్వహణకు అడ్డుగా మారిందంటున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి జనగణన ప్రారంభమవుతున్నందున పంచాయతీల విభజన జరగడం లేదని, దాంతో లోకల్ ఫైట్ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటున్నారు.ఏపీలో పంచాయతీ పాలకవర్గాలకు 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వరకు ఆ పంచాయతీ పరిధిలో మార్పులు, చేర్పులు చేయడం చట్టపరంగా కుదరదని చెబుతున్నారు. దీంతో జనవరిలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మార్చుకుని..పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని నిర్ణయానికి వచ్చిందట.ప్రభుత్వ ఆలోచనల ప్రకారం వచ్చే ఏడాది జూన్ లేదా జులై నెలల్లోనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి మూడు నెలలు ముందుగా అంటే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచనలు కూడా ఇచ్చింది. స్టేట్ ఈసీ కూడా ఎన్నికల సన్నాహాలు స్పీడప్ చేసింది. జనవరిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే కొన్ని రాజకీయ అంశాలు..మరికొన్ని టెక్నికల్ అంశాలు..పంచాయతీ పోరును లేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రభుత్వంలో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నంతకాలం మార్పులు చేయరాదని చట్టం చేశారు. ప్రస్తుతం పంచాయతీల పునర్విభజనకు ఈ చట్టమే అడ్డంకిగా మారిందట. గత ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్‌లను ఏకపక్షంగా గెలుచుకుంది. ఇప్పుడు కూటమి కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ప్లాన్ చేస్తోంది.ఇందుకోసం కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి టీడీపీ, జనసేన నేతల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయట. కొన్ని పంచాయతీల్లో విపక్షం బలంగా ఉండటంతో వాటిని రెండుగా విడగొట్టడం లేదా దగ్గరలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రపోజల్స్ వచ్చినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం చేసిన చట్టంతో న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో..ఏప్రిల్ 2వరకు వెయిట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. అప్పటి స్టేట్ ఈసీకి కొత్త కమిషనర్ వస్తాడని..కొత్త కమిషనర్ ద్వారానే ఎన్నికలు పెట్టాలనేది కూడా ఓ ఆలోచన అంటున్నారు. ఏదేమైనా ఏపీలో పంచాయతీ పోరు జూన్ లేదా జులైలోనే జరిగే అవకాశం ఉందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

## మరొకసారి డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పనుంది త్వరలో మరొకసారి డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వచ్చే నెలలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. ఖాళీగా ఉన్న దాదాపు 2,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు నోటిఫికేషన్ కు సంబంధించిన ప్రక్రియను సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీని నిర్వహిస్తామని చెప్పారు. అన్నట్లుగానే ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశారు. తర్వాత మెగా డీఎస్సీని పూర్తి చేశారు. దాదాపు 15,941 ఉపాధ్యాయ పోస్టులను ఒక్కసారిగా భర్తీ చేసి రికార్డు సృష్టించారు. విద్య విషయంలో అశ్రద్ధ చేయకుండా వెంటవెంటనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని, అలాగే ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు.నారా లోకేశ్ హామీ ఇచ్చినట్లుగానే వచ్చే నెలలో 2,500 పోస్టులు భర్తీ చేయడానికి దాదాపు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ అందింది. అయితే కొత్తగా నిర్వహించే డీఎస్సీలో మాత్రం ఇంగ్లీష్ లో మంచి ప్రావీణ్యంతో పాటు కంప్యూటర్ పై అవగాహన ఉండేలా ఒక పరీక్ష నిర్వహించాలని విద్యాశాఖ ఆలోచనలో

# కమలం గూటికి ఆ ముగ్గురు...

శ్రీకాకుళం, జనవరి 5, శ్రీకాకుళం జిల్లా రాజకీయాలు ఎవరికీ అంతు పట్టవు. అధికార ప్రతిపక్ష పార్టీల్లో విభేదాలు ఉన్నాయి. అధికార పార్టీలో కోల్డ్ వార్ సాగుతుండగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం ప్రత్యక్షంగానే విభేదాలు ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు బయట పడుతున్నాయి. ఆమదాలవలస లో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇన్చార్జి బాధ్యతలనుంచి తప్పించారు. ఆయన స్థానంలో ద్వితీయ శ్రేణి నాయకుడు చింతాడ రవికుమార్ కు బాధ్యతలు కట్టబెట్టారు. కుటుంబ వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాసును పార్టీ నుంచి సస్పెన్షన్ చేశారు. ఇచ్చాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయలక్ష్మిని త్వరలో తప్పిస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే వైసీపీ నుంచి నిరాదరణకు గురైన నేతలు ఇప్పుడు వేరే పార్టీలో చేరలేకపోతున్నారు. ఎందుకంటే కూటమి పార్టీల నుంచి వారికి ఆహ్వానం లేదువచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారాంకు టికెట్ దక్కదన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో ఆయన పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేశారు సీతారాం. కానీ ప్రజారాజ్యం పార్టీలో చేరి తర్వాత టిడిపిలోకి వచ్చారు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. గత మూడుసార్లు పోటీ చేసి ఒకసారి మాత్రమే గెలిచారు. అందుకే జగన్మోహన్ రెడ్డి పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ ఉంది. అయితే ఆయన టిడిపిలోకి వచ్చే ఛాన్స్ లేదు. జనసేన లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు బిజెపిలోకి వెళ్తారన్న ప్రచారం పతాక స్థాయిలో ఉంది.జగన్మోహన్ రెడ్డి చాలామందికి అవకాశాలు ఇచ్చారు. అలా అవకాశాలు కల్పించిన నేతల్లో దువ్వాడ శ్రీనివాసు ఒకరు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన దువ్వాడ శ్రీనివాస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టిన వెంటనే ఆయన వెంట అడుగులు వేశారు. అందుకే దువ్వాడ శ్రీనివాస్ కు ఒకసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు జగన్మోహన్ రెడ్డి. మూడుసార్లు ఆయన ఓడిపోయారు. అయితే ఎమ్మెల్సీ ని చేసి చట్టసభలకు పంపించారు జగన్. అయితే ఇప్పుడు వ్యక్తిగత కుటుంబ వివాదాలతో పార్టీ వేటు వేసింది. తిరిగి ఆయన చేరిక కష్టమేనని తేలిపోయింది. దీంతో ఆయన సైతం బిజెపిలో చేరుతారని ప్రచారం నడుస్తోంది. ఎందుకంటే టిడిపి తో పాటు జనసేనలో ఆయనకు అవకాశం లేనట్టే.ఇచ్చాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయలక్ష్మి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆమె వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆమె భర్త పిరియా సాయిరాజ్ పోటీ చేసి ఓటమి చవిచూశారు. అయితే మరోసారి ఆమెకు చాన్స్ లేదని తెలుస్తోంది. త్వరలో ఇచ్చాపురం నియోజకవర్గానికి కొత్త సమన్వయకర్త వస్తారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే పిరియా విజయలక్ష్మి సైతం బిజెపిలో చేరడం ఖాయమని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం. అయితే బిజెపి హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అన్నది చూడాలి. ఎందుకంటే ఇక్కడ తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు

# స్థానికంగా బలపడుతోన్న కమలం

న్యూఢిల్లీ జనవరి 5, (న్యూస్ పల్స్)భారతీయ జనతాపార్టీ.. ప్రపంచంలో అత్యధిక సభ్యంత్వం కలిగిన పార్టీ. 12 ఏళ్లుగా దేశంలో అధికారంలో ఉంది. ఉత్తరాది పార్టీగా పదేళ్ల క్రితం వరకు బీజేపీకి ముద్ర ఉండేది. కానీ తర్వాత దక్షిణాదిన కూడా పాగా వేసింది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. కేరళ, తెలంగాణ, తమిళనాడులో పాగా వేయాలని ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉంటే.. దక్షిణాదిలో బీజేపీ అర్బన్ పార్టీగానే గుర్తింపు ఉంది. కానీ 2025 డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. ప్రతిపక్ష కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టింది. ప్రాంతీయ పార్టీలను మించి సీట్లు గెలిచింది. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతోందన్న సంకేతాలు వస్తున్నాయి. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, గోవా, అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది.

మహారాష్ట్రలో..

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 117 స్థానాలతో ముందంజలో నిలిచింది. మిత్ర పక్షాలు ఈక్‌నాథ్ శిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ కలిసి 200+ సీట్లు సాధించాయి. మహాఘట్‌బంధన్‌కు 37 మాత్రమే వచ్చాయి. ఈ మైత్రి విజయం బీజేపీ దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో బలపడుతుందనడానికి నిదర్శనం.

కర్ణాటకలో అధికార పార్టీకి షాక్..

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో పట్టణ స్థానిక సంస్థల్లో బీజేపీ 40 సీట్లతో ఆధిక్యం చెప్పింది. కాంగ్రెస్ 23, జేడీఎస్ ఒకటి, స్వతంత్రులు 2 మాత్రమే గెలిచారు. అధికార పార్టీని కాదని అక్కడి ఓటర్లు బీజేపీకి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించారు.

గోవాలో..

ఉత్తరాది రాష్ట్రం గోవాలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడ బీజేపీ?మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కూటమి 32 సీట్లు సాధించింది. కాంగ్రెస్ 10, ఆప్ 1, స్వతంత్రులు 4. అధికార బీజేపీ స్థానిక స్థాయిలో బలపడినట్టు నిదర్శనం.

అరుణాచల్ ప్రదేశ్..

అరుణాచల్‌లో జిల్లా కౌన్సిల్‌లో బీజేపీ 170 సీట్లు, పంచాయతీల్లో 6,085 సీట్లు గెలిచాయి. పీపీఏ 648, ఎన్‌పీపీ 160, స్వతంత్రులు 627, కాంగ్రెస్ 216 గెలిచాయి. ఈశాన్య రాష్ట్రంలో బీజేపీ ఆధిపత్యం పెరగడం గమనార్హం.

కేరళలో..

కేరళ పంచాయతీల్లో యూడీఎఫ్ 505, ఎల్‌డీఎఫ్ 345, స్వతంత్రులు 64, బీజేపీ 26 సీట్లు గెలిచాయి. తిరువనంతపురం మున్సిపాలిటీలో బీజేపీ గణనీయ పురోగతి చెందింది. గతంతో పోలిస్తే చాలా పంచాయతీల్లో బీజేపీ విజయం సాధించింది.

ఈ ఎన్నికలు బీజేపీ అట్టడుగుస్థాయి బలాన్ని చూపుతున్నాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ బలపడింది. 2024 లోక్‌సభ తర్వాత పార్టీ స్థానిక స్థాయిలో దృష్టి పెట్టి, దక్షిణ?ఈశాన్యంలో పట్టు పెంచుకుంది. తెలంగాణలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి భారతి



విజయవాడ, జనవరి 5, రాజకీయ పార్టీల అధినేతలకు సొంత కుటుంబ సభ్యుల అండ ఉండాలి. ఒకరే రాజకీయం చేస్తామంటే కుదరదు. చంద్రబాబు తన కొడుకు లోకేష్ తో పాటు బావమరిది నందమూరి బాలకృష్ణను తెచ్చుకున్నారు. ఆపై బాలకృష్ణ అల్లుడు శ్రీ భరత్ కూడా ఉన్నారు. భార్య భువనేశ్వరి తో పాటు కోడలు బ్రాహ్మణి అవసరమైన పక్షంలో సాయం అందిస్తున్నారు. తమ్ముడు కుమారుడు నారా రోహిత్ కూడా అందుబాటులో ఉంటున్నారు. పవన్ కళ్యాణ్ కు అండగా అవసరమైన ప్రతి చోట మెగా ఫ్యామిలీ ఉంటుంది. ఇప్పటికే నాగబాబు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. అయితే ఒక ప్రాంతీయ పార్టీ మనుగడ సాధించాలంటే కుటుంబ సభ్యుల అండ అధినేతకు అవసరం. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డికి స్పష్టమైన లోటు కనిపిస్తోంది. మొన్నటి వరకు తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడేవారు. కానీ ఇప్పుడు వారిద్దరూ దూరమయ్యారుజగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంతా ఆయనకు అండగా నిలుస్తూ వచ్చింది. ఎంతలా అంటే ఆయన జైలుకు వెళ్లిన షర్మిల పాదయాత్ర చేశారు. విజయమ్మ అంతా తానై చూసుకున్నారు. కుటుంబంలో ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పని చేశారు. 2019 ఎన్నికల వరకు అదే పరిస్థితి కొనసాగింది. కానీ ఆ కుటుంబంలో వ్యక్తిగత వివాదాలు చెలరేగాయి. విజయమ్మ పూర్తిగా రాజకీయాలకు దూరమయ్యారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ సొంత పార్టీ ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. ఇటువంటి తరుణంలో జగన్మోహన్ రెడ్డికి సొంత కుటుంబ సభ్యుల అండ అంటూ ఏమీ లేకుండా పోతోంది. నిజంగా అది ఆయనకు లోటు.సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. 25 పార్లమెంటరీ స్థానాల పరిధిలో.. వారానికి ఒక పార్లమెంట్ స్థానంలో పర్యటించాలని చూస్తున్నారు. అలా ఒక ఆరు నెలల పాటు పార్టీ శ్రేణులతో గడపాలని భావిస్తున్నారు. తరువాత పార్టీలో సమూల మార్పులు తీసుకొచ్చి.. సమర్థులైన నేతలకు ఇన్చార్జి బాధ్యతలు కట్టబెడతారు. తరువాత ప్లీనరీ ఉంటుంది. పార్టీ మేనిఫెస్టో ప్రకటన కూడా ఉంటుంది. 2027 ద్వితీయార్థంలో పాదయాత్ర మొదలు పెడతారు. అంటే క్షణం తీరికలేని షెడ్యూల్ ఆయనది. ఇటువంటి సమయంలో కుటుంబ సభ్యుల అండ చాలా అవసరం. అందుకే తన భార్య భారతి రెడ్డిని రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే కుమార్తెలను సైతం తెరపైకి తెస్తారని టాక్ నడుస్తోంది. 2029 ఎన్నికల్లో సర్వశక్తులు వడ్డాల్సి ఉంటుందని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా తన భార్య భారతీ రెడ్డి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# భగ్గుమన్న బంగారం...



ముంబై, జనవరి 5, (న్యూస్ పల్స్) బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి గట్టి షాక్ తగిలింది. ఉన్నట్టుండి రాత్రికి రాత్రే ఇంటర్నేషనల్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ఇతర అంతర్జాతీయ సంకేతాలు బాగానే ఉన్నప్పటికీ.. 2 రోజుల కిందట అమెరికా తీసుకున్న సంచలన చర్యలు రేట్లు మళ్లీ పుంజుకునేందుకు దారి తీశాయి. దీంతో జీవన కాల గరిష్టాల నుంచి కిందటి వారం పసిడి, వెండి రేట్లు భారీగా దిగి రాగా.. ఇప్పుడు మళ్లీ ఒక్కసారిగా ఎగబాకాయి. దీంతో రేట్లు ఇంకా పెరుగుతాయేమోనని ఆందోళన వ్యక్తం అవుతోంది యావత్ ప్రపంచానికి షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనెజువేలాపై దాడులు జరిపి.. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను బంధించింది. అక్కడి అధ్యక్ష భవనం నుంచి అమెరికాకు తీసుకొచ్చింది. ఇదే సమయంలో అక్కడ అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేస్తాయని ప్రకటించారు. అయితే అకస్మాత్తుగా వెనెజువెలాపై ట్రంప్ సర్కార్ విరుచుకుపడటంతో యావత్ ప్రపంచమే ఆశ్చర్యపోయింది. దీంతో మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి నెలకొంది. ఇటీవల రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఒక కొలిక్కి వస్తుందన్న అంచనాలతో గోల్డ్, సిల్వర్ రేట్లు కాస్త దిగి రాగా.. ఇప్పుడు అమెరికా – వెనెజువెలా సంఘర్షణతో మొదటికొచ్చింది.ఇంటర్నేషనల్ మార్కెట్లో 6 గంటల వ్యవధిలో బంగారం, వెండి రేట్లు రికార్డ్ స్థాయిలో ఎగబాకాయి. ఆదివారం రోజు ఈ ధరల్లో మార్పు ఉండదు. ఇక అర్ధరాత్రి 12 దాటిన తర్వాత రేట్లు అదే స్థాయిలో పెరుగుతూ పోయాయి. కిందటి రోజు అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 4330 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఇప్పుడు అది మళ్లీ 4410 డాలర్ మార్కు దాటి దూసుకెళ్తుంది. అంటే 6 గంటల్లోనే ఏకంగా 80 డాలర్లకు పైగా పెరిగింది. స్పాట్ సిల్వర్ రేటు కూడా.. ఔన్సుకు 72 డాలర్ల స్థాయి నుంచి.. 76 డాలర్ల మార్కును తాకింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ధరల పెంపు ప్రభావం దేశీయంగా.. ఉదయం 10 గంటల తర్వాత కనిపిస్తుంది.ప్రస్తుతం మాత్రం దేశీయంగా బంగారం, వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్స్ గోల్డ్ రేటు తులం రూ.. 1,24,500 వద్ద ఉంది. జనవరి 3న ధర తగ్గగా.. దానికి ముందు 1,2 తేదీల్లో పెరిగింది. ఇక 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో రూ. 1,35,820 వద్ద ఉంది. ఇక వెండి ధర ప్రస్తుతం కిలోకు రూ. 2.57 లక్షల వద్ద ఉంది. దీనికి ముందు జనవరి 3న రూ. 3 వేలు తగ్గగా.. జనవరి 2న రూ. 4 వేలు పెరిగింది.

# ఏఐతో పెద్ద ఎత్తున దర్శనాలు



తిరుమల, జనవరి 5, తిరుమలలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ అధికారులు అన్ని రకాల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వదర్శనంతో పాటు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వైకుంఠ ద్వారం ద్వారా 88,662 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. హుండీ ద్వారా భారీగా ఆదాయం వచ్చిందని, రూ.5.05 కోట్లు సమకూరిందని అధికారులు తెలిపారు. అలాగే, 24,417 మంది భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ తలనీలాలు సమర్పించారు. ఆదివారం సాయంత్రం నాటికి కూడా 50 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు.భక్తుల సౌకర్యార్థం, టీటీడీ అధికారులు రద్దీని అంచనా వేస్తూ, అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటున్నారు. సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా త్వరగా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీ దర్శనాలకు పరిమిత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. ఒఐ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా దర్శన సమయాన్ని తగ్గించగలిగారు. క్యూలైన్‌లో ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం కల్పించడం అనేది భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా మారింది. ఈ నెల 8వ తేదీ వరకు ఇదే పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు.అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు. 'ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించాము. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించాము. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నాము' అని తెలిపారు.

# కవితక్క... ఎందీ లెక్క

హైదరాబాద్, జనవరి 5, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ కు పెద్ద అడ్డుగా మారారు. కల్వకుంట్ల కవిత కారు స్పీడుకు బ్రేకులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఒకరకంగా రాజకీయంగా కాంగ్రెస్ ను అణగదొక్కి తాము పైకి రావాలని భావిస్తున్న గులాబీ పార్టీకి ముల్లులాగా కల్వకుంట్ల కవిత తయారైందని చెప్పాలి. ఆమె ఆగ్రహం హరీశ్ రావు పైన. ఆమె కోపం సంతోష్ రావు పైన. ఆమె అసంతృప్తి కేటీఆర్ పైన. కానీ ప్రతి రోజూ కల్వకుంట్ల కవిత చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నాయి. సొంత పార్టీలోనే కవిత వ్యాఖ్యలను సమర్థించే వారు అనేక మంది ఉన్నారు. తాజాగా హరీశ్ రావు పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు మరోసారి గులాబీ పార్టీలో కలకలం రేపుతున్నాయనే చెప్పాలి.ఒకవైపు కృష్ణా నది జలాల అంశంపైన, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపైన ప్రభుత్వ విమర్శలను తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ భావిస్తుంటే దానికి కల్వకుంట్ల కవిత గండి కొడుతున్నట్లే కనపడుతుంది. హరీశ్ రావును ఒక మాట అంటే అసెంబ్లీ ని బాయ్ కాట్ చేశాడన్నారు. మరి కేసీఆర్ ని ఎన్నో మాటలు అన్నప్పుడు ఎందుకు చేయలేదని కవిత ప్రశ్నించారు. గుంట నక్క హరీశ్రావు ధనదాహం తీర్చుకోవడం కోసం పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టాడంటూ కల్వకుంట్ల కవిత ఆరోపించార. జూరాల నుంచి నిర్మించాల్సిన పాలమూరు?రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చింది హరీశ్ రావే నని అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు దండుకోవడానికే ఈ మార్పు చేశాడంటూ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు.సొంత రాష్ట్రం వస్తే నీళ్లు వస్తాయని, వలసలు ఆగిపోతాయని, తమ బతుకులు బాగుపడతాయని అనుకున్న పాలమూరు ప్రజలు గుంట నక్క హరీశ్ రావు చేతుల్లో బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. హరీశ్ రావు ధనదాహానికి పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజలు బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత అనడంతో ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు ఊతమిచ్చినట్లయింది. అయితే కల్వకుంట్ల కవిత కు కౌంటర్ ఇచ్చే వారు ఇప్పుడు బీఆర్ఎస్ లో కనిపించడం లేదు. అలాగే హరీశ్ రావు కూడా తనపై కవిత చేస్తున్న ఆరోపణలకు కూడా సమాధానం ఇవ్వలేదు. కల్వకుంట్ల కవిత ను కంట్రోల్ కేసీఆర్ పెట్టకుంటే పార్టీ మరింత డ్యామేజ్ అవుతుందని గులాబీ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం కల్వకుంట్ల కవిత కారు స్పీడ్ కు బ్రేకులు వేస్తున్నారన్నది సుస్పష్టంగా తెలుస్తోంది.

# కేసీఆర్ సెంట్రిక్ గా స్కెచ్



హైదరాబాద్, జనవరి 5 దమ్ముంటే అసెంబ్లీకి రా. అన్ని అంశాలపై చర్చిద్దాం. ఓడగొడితే ప్రజల ముఖం చూడవా అంటూ..కేసీఆర్ ఇగోను టచ్ చేస్తున్నారు సీఎం రేవంత్. గులాబీ బాస్ మాత్రం రేవంత్ వ్యూహానికి చిక్కకుండా సభకు రాకుండానే తన సెంట్రిక్‌గానే చర్చ జరిగేలా స్కెచ్ వేశారట. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా రేవంత్ ఇంకా ప్రెజర్ పెంచుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అనడం హాట్ టాపిక్ అవుతోంది. సభకు రాకుండానే సార్ లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారా? ఏం చేసైనా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించాలనేది రేవంత్ వ్యూహమా?మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. లేటెస్ట్‌గా సార్ మీడియా ముందుకు వచ్చారు. కృష్ణా జలాలు, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతలపై స్ట్రాంగ్ వాయిస్ వినిపించి చర్చకు తెరలేపారు. ఆ తర్వాత అసెంబ్లీ సెషన్ స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి ఇంకా క్యూరియాసిటీ పెంచేశారు. అసెంబ్లీలో చర్చలో పాల్గొనేందుకు కేసీఆర్ వస్తున్నారంటూ లీకులు వచ్చాయి. కానీ శుక్రవారం జరిగిన సభకు సార్ రాలేదు. సెంబ్లీకి హాజరైన బీఆర్ఎస్ శాసనసభ్యులు కూడా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని వాకౌట్ చేశారు.అయితే కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ ఎత్తుకున్న రాగాన్ని ఎంతకు వదిలి పెట్టడం లేదు సీఎం రేవంత్. పదేపదే సవాళ్లు విసురుతున్నారు. పైగా మీరు సభకు రండి..సలహాలు..సూచనలు ఇవ్వండి అంటూ పిలుపిస్తున్నారు. అంతటితో ఆగకుండా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన గౌరవానికి ఎలాంటి భంగం కలిగించబోమని హామీ ఇస్తున్నారు రేవంత్. గత సర్కార్ హయాంలో జరిగిన తప్పిదాలపై చర్చించేందుకు కేసీఆర్ సభకు రావాలని అంటున్నారు. అంతేకాదు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా తెలంగాణ ఉద్యమకారులు ఒత్తిడి తేవాలని కూడా రేవంత్ చెప్పుకొస్తున్నారు. మంత్రి వివేక్, ప్రభుత్వ సలహాదారు కేకే లాంటి తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా ప్రెస్‌మీట్ పెట్టాలంటూ స్వయంగా రేవంతే సూచించడం ఆసక్తికరంగా మారింది.లేటెస్ట్‌గా సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికీ ఎన్నో సార్లు కేసీఆర్‌కు సవాల్ చేశారు రేవంత్. అయినా కేసీఆర్ మాత్రం రేవంత్ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి రావడం లేదు. అసలు రేవంత్ పేరెత్తి మాట్లాడేందుకు సార్ ఇష్టపడట్లేదంటున్నాయి గులాబీ శ్రేణులు. రేవంత్ మాత్రం ఏం చేసైనా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించే స్కెచ్ వేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటానని చెప్తునే.. దమ్ముంటే అసెంబ్లీకి రా అని సవాల్ విసరడం వెనక..పెద్ద ఎత్తుగడే ఉందన్న చర్చ జరుగుతోంది. అయితే లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా సీఎం రేవంత్ లాగే..కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అంటుండటం చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అంటున్నారు కవిత. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవు పలికారు.ఇలా పార్టీ ఏదైనా..లీడర్ ఎవరైనా..అందరినోట సార్ సభకు రావాల్సిందేనన్న మాట వినిపించేలా చేయాలన్నదే రేవంత్ స్కెచ్ అంటున్నారు. ఓవైపు సీఎం రేవంత్.. కేసీఆర్ సభకు రావాలంటూ సవాళ్లతో ఇగోను టచ్ చేసే స్కెచ్ వేస్తున్నారట. ఇప్పటివరకు కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేసిన ఎత్తులేవి సక్సెస్ కాలేదని..అందుకే రేవంత్ కొత్త డ్రామా షురూ చేశారని గులాబీ లీడర్లు మండిపడుతున్నారు.కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ..తెలంగాణ ఉద్యమకారులతో ప్రెస్‌మీట్ పెట్టించి ప్రజల్లో ఓ చర్చకు తెరలేపాలనేది రేవంత్ వ్యూహమట. సరిగ్గా ఇదే టైమ్‌లో కవిత కూడా కేసీఆర్ సభకు రావాల్సిందేనంటూ మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా అన్ని దిక్కుల ఒత్తిడి తెచ్చి కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేస్తున్న ఎత్తులు ఎప్పుడు సక్సెస్ అవుతాయో చూడాలి.

# కేటీఆర్ నియోజకవర్గం.... మార్పు కోరుకుంటున్నారా..



హైదరాబాద్, జనవరి 5 తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ పరిపాలించారు. రెండు పర్యాయాలు కూడా నాటి ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ కీలక శాఖలను పర్యవేక్షించారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉద్యమం జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఆయన కొనసాగుతున్నారు.సిరిసిల్ల ప్రాంతంలో కేటీఆర్ కు బలమైన క్యాడర్ ఉంది. ఇక్కడ చేనేత కార్మికులకు ఆయన అనేక విధాలుగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో లేదు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగుతున్నప్పటికీ.. ఫార్ములా ఈ కార్ రేసు లో ఆయన తీవ్రస్థాయిలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆయనను ఏసీబీ విచారించింది.2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అనుకూల ఫలితాలను సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలను సాధించింది. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలను కూడా సాధించలేకపోయింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోయింది. ఇన్ని ఓటముల సమయంలో భారత రాష్ట్ర సమితికి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగారు.కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడి హోదాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పర్యాయాలు పర్యటించారు. గతంలో సిరిసిల్ల మీద కేటీఆర్ అంత సీరియస్ గా దృష్టి పెట్టేవారు కాదు. అయితే ఇప్పుడు కేటీఆర్ సిరిసిల్ల మీద ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వారం వారం నియోజకవర్గానికి వెళ్తున్నారు. గతంలో కేటీఆర్ నెలకు ఒకసారి సిరిసిల్లకు వస్తే గొప్పగానే ఉండేది. అయితే ఇప్పుడు పూర్తిగా మారిపోయింది.గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించానని చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు సిరిసిల్లలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇటీవల స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆయన ఒక్కసారిగా ఆత్మ రక్షణలో పడిపోయారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నల్లేరు మీద నడక మాదిరిగా గెలవలేదు. అధికార పక్షానికి పోటీ మాత్రమే ఇవ్వగలిగింది. అయితే ఈ ఫలితాలు కేటీఆర్ ను ఇబ్బందికి గురి చేశాయని వార్తలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్ల నియోజకవర్గం లో కేటీఆర్ కు అనుకూలంగా అన్ని జరిగిపోయాయి. ఇప్పుడు పరిస్థితి మాత్రం అలా లేదు. కార్యకర్తలు ఇతర పార్టీలవైపు వెళ్ళడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ వలసలను అడ్డుకోవడానికి.. నాయకత్వంలో భరోసా నింపడానికి కేటీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని.. అందువల్లే ప్రజలలో ఉండాలని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది.అధికారం ఉన్నప్పుడు కేటీఆర్ అభివృద్ధి పై దృష్టిపెట్టారని.. అప్పట్లో ఆయన నాయకత్వం మధ్య సమన్వయం సాధించడంలో దృష్టి పెట్టలేదని.. అందువల్లే సిరిసిల్లలో గులాబీ పార్టీ నాయకుల మధ్య విభేదాలు పెరిగాయని ప్రచారంలో ఉంది. అందువల్ల కేటీఆర్ ప్రజల్లో ఉంటున్నారు. వారి మధ్య ఉన్న గ్యాప్ ను పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. రచ్చబండ లాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.సిరిసిల్ల అనేది తెలంగాణ రాష్ట్రంలో ఒక నియోజకవర్గం మాత్రమే కాదు. కేటీఆర్ కు బలమైన రాజకీయ కోట. ఆ కోట ఎప్పటికీ బలంగానే ఉండాలి. అలా కాకుండా పగుళ్లు ఏర్పడితే ఇబ్బందికరమైన వాతావరణం నెలకొంటుంది. భవిష్యత్ కాలంలో కేటీఆర్ నాయకత్వాన్ని ఆ పరిణామం ఇబ్బందికి గురిచేస్తుంది. అందువల్ల ఈ నష్టాన్ని పూడ్చడానికి కేటీఆర్ ఏకంగా నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతున్నారు .

# ఏసీల్లేకుండా ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్, జనవరి 5, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశానికే ఆదర్శంగా నిర్మించాలని సంకల్పించింది. తెలంగాణ విజన్ 2047లో భాగంగా దీనిని నిర్మిస్తోంది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీలోనే ఎకనామిక్ సమ్మిట్ నిర్వహించారు. భారీగా పెట్టుబడులు రాబట్టారు. ఈ నేపథ్యంలో సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏసీలు లేకుండా సిటీ నిర్మిచాలని భావిస్తున్నారు. ఏసీలకు ప్రత్యామ్నాయంగా డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ప్రవేశపెడుతోంది.ఫ్యూచర్ సిటీని తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో నిర్మించనుంది. రంగారెడ్డి జిల్లా మీరాఖాన్‌పేటలో ఈమేరకు పనులు జరుగుతున్నాయి. ఇందులో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)లో ఏఐ సిటీ (300 ఎకరాలు), హెల్త్‌సిటీ (200 ఎకరాలు), ఎడ్యుకేషన్ హబ్ (500 ఎకరాలు), లైఫ్ సైన్సెస్ పార్క్ (3వేల ఎకరాలు) ఏర్పాటు. గుజరాత్ గిఫ్ట్ సిటీ, పోచంపల్లి ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్ గేట్‌వేల్లో ఇప్పటికే డీసీఎస్ విజయవంతమైంది.ఏసీల ఏర్పాటుతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలోనూ కాలుష్యం లేకుండా నిర్మించడంలో భాగంగా ఏసీలు లేకుండా చేయాలని నిర్ణయించింది. ఏసీలు వేడిని పెంచుతాయి. డీసీఎస్ ఒక సెంట్రల్ పాయింట్‌లో నీటిని చల్లబరిచి పైపుల ద్వారా భవనాలకు సరఫరా చేస్తుంది. గదులలోని ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటితో ఉష్ణోగ్రత తగ్గిస్తాయి. వేడెక్కిన నీరు తిరిగి ప్లాంట్‌కు వెళ్తుంది. మళ్లీ చల్లబడి పైపల ద్వారా తిరిగి వస్తుంది.డీసీఎస్‌తో 30 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. కార్బన్ ఉద్గారాలు 25?40% వరకు తగ్గుతాయి. ఫ్యూచర్‌సిటీలో మాల్స్, టౌన్‌షిప్‌లకు ఇది అనువైన మోడల్. దీర్ఘకాలంలో నిర్మాణ ఖర్చు తక్కువ, ఆస్తి విలువలు పెరుగుతాయి. తెలంగాణలో మొదటిసారి డీసీఎస్ ఫ్యూచర్ సిటీలో అమలవుతోంది. దీంతో ఈ నగరం గ్లోబల్ స్మార్ట్ సిటీల స్థాయికి ఎదుగుతుంది.

# సీఎంవో లో షాడో లేడీ...?

హైదరాబాద్, జనవరి 5, సరిగ్గా కొద్ది రోజుల క్రితం ఇండస్ట్రీల భూములకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పేరుతో ఒక పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వం దీని గురించి ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే..ఆ వ్యవహారం మొత్తం గులాబీ పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఏకంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు.. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో ఉన్న పారిశ్రామిక వాడల్లోకి వెళ్లారు. అధికార కాంగ్రెస్ పార్టీ మీద ఎంత విషం చిమ్మాలో.. అంత చిమ్మేశారు.. దీంతో స్వయంగా ఐటీ శాఖ మంత్రి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆ పాలసీ గురించి తాము మాట్లాడలేదని.. చర్చల దశలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.హిల్ట్ పాలసీకి సంబంధించిన వ్యవహారం గులాబీ పార్టీకి చేరడానికి ప్రధానంగా ఇద్దరు అధికారులు కారణమని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. ఆ తర్వాత వారిపై వేటు వేసింది. ఈ వ్యవహారంతో సెక్రటేరియట్ లో ఏం జరుగుతోంది.. సీఎం ఓలో ఏం జరుగుతోంది అనే చర్చ మొదలైంది. ప్రభుత్వ విధానాలు రహస్యంగా ఉండాల్సిన చోట ఇలా బహిర్గతం కావడం పట్ల చాలామంది ముక్కున వేలేసుకున్నారు. ఆ ఇద్దరు అధికారుల వ్యవహార శైలి తర్వాత సీఎంఓ లో తీసుకునే నిర్ణయాలు బయటికి వెళ్ళకుండా ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇప్పుడు తెలంగాణ సీఎంఓ గురించి ఓ సంచలన కథనం ప్రసారమైంది. దీనిని రాజ్ న్యూస్ అనే ఛానల్ ప్రసారం చేసింది. తెలంగాణ సీఎం ఓలో మాధవి అనే ఒక మేడం ఉన్నారట. ఆమె ఏం చెబితే సీఎం ఓలో అది జరుగుతుందట. అంతేకాదు తిరుపతిలో ఆమెకు విఐపి ప్రోటోకాల్ కూడా ఇప్పించారట. తెలంగాణ సీఎంఓ మొత్తాన్ని ఆమె శాసిస్తున్నారట. అనుకూలమైన అధికారులకు పోస్టింగులు కూడా ఆమె ఇప్పిస్తున్నారట. దీనికోసం భారీగానే వసూలు చేస్తున్నారట. పైగా ఆమెకు ప్రభుత్వంలో కీలకమైన నాయకుడి అండదండలు ఉన్నాయట.. అందువల్లే ఆమె ఏం చేసినా సరే సీఎం ఓలో చెల్లుబాటు అవుతోందట. వాస్తవానికి ఇలాంటి విషయాలను గులాబీ పార్టీ అనుకూల మీడియా లేదా ఆ పార్టీ మౌత్ పీస్ టెలికాస్ట్ చేయాలి. కానీ ఇంత నిగూఢమైన సమాచారాన్ని గులాబీ పార్టీ అనుకూల మీడియా సంపాదించలేకపోయింది. దాని కంటే ముందుగానే రాజ్ న్యూస్ లో ఈ వార్త ప్రసారమైంది. ఇది నిజమా? అని గ్రూక్ ను అడిగితే నిరాధారం అని చెప్పింది. అయితే ఇదే రాజు న్యూస్ పేరుతో తెలంగాణ భవన్లో గులాబీ పార్టీ అనుకూల ఛానల్ ప్రసారాలు చేసేది. ఆ తర్వాత కొంతకాలానికి టీ న్యూస్ ఏర్పాటయింది. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీకి రాజ్ న్యూస్ ప్రసారం చేసే కథనాలు సోషల్ మీడియాలో పోస్టింగులు అయ్యాయి. ఈ ప్రకారం చూసుకుంటే టీ న్యూస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా ప్రయత్నించడం లేదని అర్థమవుతోంది.

మేడమ్ సార్ మేడమ్ అంతే!

తెలంగాణ సీఎంవోలో మేడమ్ మాధవి గారి హవా,సీఎంవోలో ఆమె చెప్పిన పని జరగపోతే అంతే సంగతులు

తిరుపతిలో ఆమెకు వీఐపీ ప్రోటోకాల్ ఇప్పించింది ఎవరు?

తెలంగాణ సీఎంవో ను శాసిస్తున్న ఆ లేడీ షాడో సీఎం ఎవరు?

# మందు బాబులకు రైతు షాక్...

మెదక్, జనవరి 5, మెదక్ జిల్లా రైతు ఆనంద్ తన మామిడి తోటను 'మందుబాబుల' బారి నుంచి కాపాడుకోవడానికి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తోటలో మద్యం తాగితే 25 చెప్పుదెబ్బలు, రూ. 5,000 జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ వినూత్న హెచ్చరిక సోషల్ మీడియాలో వైరల్ అయింది.సాధారణంగా తోటల్లోకి పక్షులు, జంతువులు రాకుండా రైతులు కాపలా కాస్తారు. కానీ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రైతు ఆనంద్ మాత్రం 'మందుబాబుల' బారి నుంచి తన మామిడి తోటను కాపాడుకోవడానికి ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన తోటను మద్యం తాగే స్థావరంగా మార్చుకున్న వారిని హెచ్చరిస్తూ ఆయన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆనంద్‌కు నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే మామిడి తోట ఉంది. నర్సాపూర్ పట్టణంలో మద్యం కొనుగోలు చేసే కొందరు వ్యక్తులు, దారి పక్కనే ఉన్న ఈ తోటను తమ 'బార్'గా మార్చుకున్నారు. చెట్ల నీడన కూర్చుని హాయిగా మద్యం సేవించడమే కాకుండా, వెళ్లేటప్పుడు ఖాళీ సీసాలను తోటలోనే పగలగొట్టి వెళ్తున్నారు. అలాగే తిన్న పదార్థాల వ్యర్థాలను డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు తోట నిండా పడేసి అపరిశుభ్రం చేస్తున్నారు.మందుబాబులు పగలగొట్టిన గాజు ముక్కల వల్ల తోటలో పనిచేసే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిందెలు చూడటానికి, నీళ్లు పెట్టడానికి వెళ్లే కూలీల కాళ్లకు ఈ సీసా పెంకులు గుచ్చుకుని పలుమార్లు రక్తగాయాలయ్యాయి. ఎన్నిసార్లు చెప్పినా, బతిమిలాడినా మందుబాబుల ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆనంద్ విసిగిపోయారు. శాంతితో చెప్పినప్పుడు వినని వారికి 'సామ దాన భేద దండోపాయాలు' వాడాలని నిర్ణయించుకున్న ఆనంద్.. తన తోట చుట్టూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందులో ఆయన రాసిన మాటలు చూసి మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.'ఇక్కడ మామిడి చెట్లలో మద్యం తాగరాదు.

తాగినచో వారికి 25 చెప్పుదెబ్బలు.. అలాగే రూ. 5,000 జరిమానా విధించబడును' అని ఆ బ్యానర్‌లో స్పష్టంగా హెచ్చరించారు. ఈ వినూత్న హెచ్చరికను చూసిన స్థానికులు దాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది కాస్తా వైరల్ అయ్యింది. నెటిజన్లు ఈ రైతు ధైర్యాన్ని అభినందిస్తున్నారు. అన్నదాత ఆవేదనను అర్థం చేసుకోవాలి.. తోటలు పార్టీలకు వేదికలు కావు అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. మరి ఈ ఘాటు హెచ్చరిక తర్వాతైనా మందుబాబులు తమ పద్ధతి మార్చుకుంటారో లేదో వేచి చూడాలి

## 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్

భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

# వృద్ధాప్యంలోదంత సమస్యలకు ఆధునిక పరిష్కారం.

## సీనియర్ దంతవైద్య నిపుణులు,ఇంప్లాటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్.

## టాస్క ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం.

జగిత్యాల వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాలను చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రం బ్రాహ్మణవాడలో ఉన్న అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్య శాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్లకు,సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యల పరిష్కారముపై అవగాహన కల్పించారు.పలువురికి దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ళు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుంచి 40 శాతం మంది ఉంటారన్నారు.నోటి ఆరోగ్య సంరక్షణ ను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయని,వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు.నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వక పోతే వయసు పై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతాయన్నారు.ధీన్తో ఆహారాన్ని సరిగా నమిలితినలేని పరిస్థితి ఉంటుందన్నారు.ముఖంలోనూ మార్పులు కనిపిస్తుంటాయని,ఈ సమస్యలకు ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కృత్రిమ దంతాలను అమర్చవచ్చన్నారు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడు వస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయని చెబుతూ పిల్లలకు,పెద్దలకు కలుగుతున్న పలు దంత సమస్యల పరిష్కారాలను సూచించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సి హన్మంత రెడ్డి,,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, ఎం.డి.యాకూబ్, ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, కే.సత్యనారాయణ, కట్ట గంగాధర్,నాయిని సంజీవ రావు,బొబ్బటి కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు మానాల కిషన్,కార్యదర్శి సింగం గంగాధర్,గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,,తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ్ ఆత్మగౌరవ పర్వం - సహస్రాబ్ద అఖండ విశ్వాసం (1026-2026)



సోమనాథ్... ఈ పదం చెవినబడగానే మన హృదయాంతరాళం పులకాంకితమై, మదిలో సగర్వ భావన మెదలుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం ప్రభాస్ పటాన్ అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12 జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని 'ద్వాదశ జ్యోతిర్లింగ' స్తోత్రం ప్రస్తుతిస్తుంది. "సౌరాష్ట్రే సోమనాథం చ..." అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా× ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది.

సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపైః ప్రముచ్యతే।
లభతే ఫలం మనోవాంఛితం మృతః స్వర్గం సమాశ్రయేత్॥

అంటే– "సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు" అని అర్థం.

కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విధ్వంసమే ఏకైక ధ్యేయంగా విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు.

ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఐతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు సుసంపన్న ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు.

అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.

సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, అక్కడి దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. వాటిని చదివే ప్రతి పాఠకుడి గుండె విలవిలలాడుతూ లిప్తపాటు విచలితమవుతుంది. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి.

భారత దేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోగల సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. అన్నింటినీ మించి సోమనాథ్‌కు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు.

అయినప్పటికీ, తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ్ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవకపోవడంపై నిస్సందేహంగా నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం ఈనాడు భరతమాత కోట్లాది బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది.

ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు 'ప్రేరేపించింది.' దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది. కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీరపుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు. దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్ప నాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి ల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన అవిరళ కృషి వెలకట్టలేనిది. అటువంటి మహానుభావులు జీవించిన నేలపై నడయాడగలగటం నిజంగా మన అదృష్టం.

స్వామి వివేకానంద 1890 దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నై నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా– "దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతోపాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు. ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవన చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగా నిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి రీవితో ఎంత శక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావన× జాతీయ జీవన స్రవంతి. అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన స్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ప్రభావం ఆత్మనాశనం, వినాశమే!"

స్వాతంత్ర్యానంతరం సమర్థుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్.. అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలుగన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఎంతో విశిష్టమైన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో నిలిచే ఉన్నాయి. సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది. 'సోమనాథ: నిత్య క్షేత్రం (సోమనాథ: ది ష్రైన్ ఎటర్నల్)' గ్రంథంతోపాటు.. సోమనాథ్‌పై ఎన్నో సమాచారభరిత, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు.

నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్టు.. ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. 'నైనం ఛిందన్తి శస్త్రాణి' అని గీతలో చెప్పినట్టు – అది ధ్వంసం చేయ శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలనూ, ఆటుపోట్లనూ ఎదుర్కొని వైభవోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు?

వందల ఏళ్ల దాడులనూ, వలసవాద దోపిడీనీ తట్టుకొని నిలబడి.. నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందంటే.. మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్క ృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది.

అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకం చేస్తోంది. శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్యులు సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం.. 'భవబీజాంకురజననా రాగాద్యాః క్షయముపగతా యస్య' అనే శ్లోకాన్ని ఆయన చెప్పాడంటారు. అంటే – "లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ.. రాగద్వేషాలనూ, సమస్త క్లేశాలనూ తుడిచిపెట్టే వాడికీ వందనాలు" అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది.

1026లో మొదటిసారి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా.. సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. ఆటంకాలెన్నెదురైనా.. ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ అభ్యుదయం తథ్యం.

నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు.

వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. వారంతా చరిత్ర గ్రంథాల్లో పాదసూచికలు మాత్రమే. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026 నాటి దాడితో ఏమాత్రమూ చెక్కుచెదరని ఆ అజేయమైన, చిరతరమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. సోమనాథ్ ఒక ఆశా గీతం. ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసే శక్తి ఉండవచ్చు. కానీ సత్యమూ, ధర్మంపై అచంచలమైన విశ్వాసమూ అమరత్వాన్ని సృజించగలవని సోమనాథ్ చాటుతోంది.

వెయ్యేళ్ల కిందట దాడికి గురై, తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్టే.. మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న, వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. శ్రీ సోమనాథ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవ సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వకల్యాణమే పరమావధిగా.. మన నాగరికతా స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తోంది.

జై సోమనాథ్!

(శ్రీ నరేంద్ర మోదీ – భారత ప్రధానమంత్రి, శ్రీ సోమనాథ్ ట్రస్టు చైర్మన్)

## హైదరాబాద్‌లో 'ట్రౌట్' చేపల సాగు కేంద్రం

రంగారెడ్డి, జనవరి 5, హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను రేపు కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది.

సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్' చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు (జనవరి 5) ప్రారంభించనున్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది. అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడా పనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది.

ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** సోమవారంనాడు గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు హర్కార వే ణుగోపాల్ రావ్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ సంతోష్ గుప్తా ,బాబురావ్ తదితరులు

## మార్కెట్ ను ముంచెత్తుతున్న నకిలీలలు

మహబూబ్ నగర్, జనవరి 5, మార్కెట్లో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అత్యుత్తమ బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి వస్తున్న వంట నూనెలను ప్రజలు వినియోగిస్తూ అస్వస్థతను కొనితెచ్చుకుం టున్నారు. సాధారణ పప్పులు, ఇతర పదార్థాలతో పాటు వంట నూనెలను కూడా కల్తీ చేస్తున్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా ప్రముఖ బ్రాండ్లకు చెందిన వంట నూనెలను కల్తీ చేస్తూ వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అధిక లాభాలను ఆర్జించడానికి నూనెలలో ఇతర నూనెలు పదార్థాలు కలుపుతూ కల్తీ చేయడమే కాకుండా ప్రముఖ కంపెనీల కవర్లను ముద్రించి వాటి ద్వారా కల్తీ వంట నూనెలను విక్రయిస్తున్నారు.ముఖ్యంగా ఓ ప్రముఖ కంపెనీ పేరుతో ప్రచారంలో ఉన్న పొద్దు తిరుగుడు విత్తనాలతో తయారు చేసిన వంట నూనెలను పత్తి గింజల నూనెతో కలిపి విక్రయిస్తున్నారు. ఈ కల్తీ నూనెను సాధారణంగా వంటలకు విక్రయించిన సమయంలో ఎలాంటి తేడా కనిపించడం లేదు. మాంసాహారం కానీ, తిను బండారాలు కానీ ఎక్కువగా వేయించిన ప్పుడు ఆ పదార్థాలు, నూనె కూడా పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తున్నాయి. కొనుగోలుదారులు కిరాణా దుకాణం యజమానులను అడిగిన సందర్భంలో డీలర్ ను సంప్రదించాలని సూచిస్తున్నారు.సంబంధిత డీలర్లు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ, నూనె ప్యాకెట్లపై ఉండే కంపెనీ అడ్రస్ ను సంప్రదించాలని సూచిస్తూ చేతులెత్తేస్తున్నారు. సదరు కంపెనీ వంటనూనె పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తుందని డీలర్ ని వివరణ కోరగా పత్తి గింజల నూనె కలపడానికి ప్రభుత్వాలే అనుమతులు ఇస్తున్నట్లు వెల్లడించడం గమనార్హం. వంటనూనె ( పొద్దు తిరుగుడు గింజల నూనె) కల్తీ విషయంలో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో పూర్వ అధికారులను సంప్రదించగా అసలు విషయం బయట పెట్టారు. వేర్వేరు గింజల నూనెను కలిపి వంట నూనెగా విక్రయించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వదని వారు వెల్లడించారు. ప్రతి వంటనూనె ప్యాకెట్లపై ఏయే పదార్థాలు వంట నూనె తయారీకి వినియోగిస్తారో వివరాలు రాసి ఉంటాయని చెప్పారు.అంటే డీలర్లు కూడా ఈ విషయంలో వాస్తవాలను దాచిపెడుతున్నట్లు అధికారుల మాటల ద్వారా తేటతెల్లం అవుతుంది. గజ్వేల్ ప్రాంత అధికారులతో పాటు, జిల్లా స్థాయి అధికారులు సైతం మామూళ్ల మత్తులో తనిఖీలు చేపట్టకపోవడంతో కల్తీ వంట నూనెను వినియోగిస్తూ ప్రజలు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రముఖ కంపెనీ వంటనూనె కల్తీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


## టిడిపి సీనియర్ నాయకుడు సుంకిరెడ్డి మృతి


తుగ్గలి: : తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఆర్మీ సైనికులు వులవాబీటీ సుంకి రెడ్డి (95) సోమవారం రోజున మరణించారు. ఆయన మరణం పట్ల పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు, ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్ నాగేంద్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ కొరకు ఆయన సేవలు అందించారని,ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి మరియు మండలానికి తీరని లోటు అని పలువురు టిడిపి నాయకులు తెలియజేశారు.గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదినారాయణ,మోహన్, శ్రీరాములు,తదితరులు ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు

# పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం



లకావత్ రాములు, కంచర్ల, వీర్నపల్లి మండలం






తాట్ల లక్ష్మీనర్సయ్య, ఓబులాపూర్, ఇల్లంతకుంట మండలం

**ప్రభుత్వ మద్దతుతో ఆసక్తి చూపుతున్న రైతులు**

**ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు ఉండవు**

**మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదు ఏండ్లపాటు ఆదాయం**

**అంతర పంటల సాగుకు అనుకూలం**





**రాజన్న సిరిసిల్ల, జనవరి - 04** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రభుత్వ మద్దతుతో పంట వేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నది. అంతర పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదుపాటు ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు లేకపోవడం రైతులకు కలిసి వస్తుంది. నాలుగో ఏడాది నుంచి ప్రతి నెలా పంట దిగుబడి.. రాబడి చేతికి అందుతుంది.అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట కూడా ఒకటి. దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో ఈ పంట సాగు బాగా తక్కువ స్థాయిలో ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది. ఏ కాలమైనా ఇబ్బందులు లేవు..ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. ఉద్యానవన శాఖా అధికారుల సలహాలు, సూచనలతో సాగు చేస్తే మంచి దిగుబడి, ఆదాయం పొందే అవకాశం ఉంది. మిగితా పంటల సాగు పోలిస్తే కూలీల అవసరం ఎక్కువ ఉండదు. కుటుంబ సభ్యులు సాగు పనులు చేసుకోవచ్చు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ప్రకృతి విపత్తులు అయిన వర్షాలు, వడగండ్ల వాన, తూఫాన్ ఇలాంటి వాటితో మిగితా అన్ని పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఏ కాలమైనా ఆయిల్ పామ్ సాగులో ఇబ్బందులు లేవు. ఎలాంటి ప్రకృతి విపత్తులు అయినా పంటకు నష్టం వాటిల్లదు.నాలుగు ఏండ్లపాటు సబ్సిడీ..జిల్లాలో భూములు ఉన్న రైతులు అర్హులు. ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ నర్సరీ అందుబాటులో ఉంది. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.213 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. డ్రిప్ సబ్సిడీ 12.5 ఎకరాలకు వస్తుంది.ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4-6 వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. అలా దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం పొందే మార్గం ఉంది. నాలుగో ఏడాది నుంచి పంట దిగుబడి మొదలు అయి.. ప్రతినెలా పంట దిగుబడి.. ఆదాయం నిరంతరం వస్తుంది. అలాగే మొదటి నాలుగు ఏండ్లపాటు అంతర పంటగా కూరగాయలు, పసుపు, పూల మొక్కలు, ఆయిల్ పామ్ ఐదో సంవత్సరం నుంచి కంది, కోకోవా ఇతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు. 194 మంది రైతులు.. 500 ఎకరాలు..జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 194 మంది రైతులు 500 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. దానికి సంబంధించి డీడీలు సైతం చెల్లించారు. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2,393 ఎకరాలకు పైగా సాగులో ఉంది.టన్నుకు రూ.19,700 ధబోయినపల్లి, ఇల్లంతకుంట, కోనరావుపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, తంగళ్లపల్లి మండలాల్లో 62 మంది రైతులు ఆయిల్ పామ్ వేయగా, గత ఆరు నెలల్లో 130 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటిదాకా కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 19,700 ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. జిల్లాకు దగ్గరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ..ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు. రైతులు ఆయిల్పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి. అలాగే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా రాజన్న సిరిసిల్ల జిల్లాకు దగ్గరలోనే ఉన్న సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ కంపెనీ ఉంది. పంట సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ గెలలు సేకరిస్తారు. ఆసక్తి ఉన్న రైతులు వీరిని సంప్రదించాలిఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్, ఉద్యాన అధికారి (సిరిసిల్ల డివిజన్) - 89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి.ఐదు ఎకరాల్లో వేసిన..- లకావత్ రాములు, వీర్నపల్లి మండలంఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే ఐదు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి వచ్చింది. ప్రతి నెలా ఆదాయం..- తాట్ల లక్ష్మీనర్సయ్య, ఓబులాపూర్, ఇల్లంతకుంట మండలంనేను నాలుగు ఎకరాల్లో పంట సాగు చేసాను. యాజమాన్య పద్ధతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది.ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి- గరిమా అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్, రాజన్న సిరిసిల్ల ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 35 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.



# అల్లాదుర్గం ఎస్ఐ శంకర్



-అల్లాదుర్గం ఎస్సై శంకర్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 5 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో, సంక్రాంతి పండుగకు గాలిపటాలతో పాటు, పక్షులను ఎగరనిద్దామని, చైనా మాంజాతో, తలెత్తే అనార్థాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలి, గాలిపటాలు ఎగరడం కోసం వినియోగించే మాంజాలకు పూత పూసిన, నైలాన్, సింథటిక్ దారాలు, పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాలిచేస్తాయి, జాతీయ హరిత ట్రైబ్యునల్, ఆదేశాలను అనుసరించి, రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని, పూర్తిగా నిషేధించడం జరిగింది, ఈ యొక్క చైనా మంజను నిలువ చేసిన, రవాణా చేసిన, చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరిస్తున్నాము, (ఎన్ ఈ సి,)223,125, బి ఎన్ ఎస్, మరియు ఎన్ ఈ సి 5,15, పర్యావరణ పరిరక్షణ, చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది, ఈ యొక్క చైనా మంజను ఎవరైనా తయారుచేసిన లేదా అమ్మిన, రవాణా చేసిన సమాచారం ఉంటే, సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని, డయల్ 100 గానీ ఫోన్ చేసి తెలపాలని, అల్లాదుర్గం మండల ఎస్సై శంకర్ తెలిపారు.......

## బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్

బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించి తప్పు చేసిందనుకోవాలి. కృష్ణా నదీ జలాలు, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల విషయంపై సభలో మాట్లాడి నిజాలను తెలియజేయాల్సిన సమయంలో బీఆర్ఎస్ సమావేశాలను బహిష్కరించి ఒకరకంగా సెల్ఫ్ గోల్ వేసుకుంది. తన వాదనలను వినిపించుకోవాల్సిన సమయంలో వెనకడుగు వేసి తాను ఈ ప్రాజెక్టు విషయంలో సరైన వాదనలు వినిపించలేక చేతులెత్తేసిందన్న కామెంట్స్ ను ఎదుర్కొనాల్సి వచ్చింది. పాలమూరు ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న రాజకీయం ఇప్పుడు వికటించింది. తెలంగాణ నీటి ప్రయోజనాలను బీఆర్ఎస్ రాజకీయం కోసం రిస్క్ లో పెడుతోందన్నది ఎక్కువ మంది అభిప్రాయం. పాలమూరుపై ప్రేమ ఉన్నట్లుగా చూపిస్తూ అసలే పనులు జరగకుండా చేస్తోందంటున్నారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు సామర్థ్యం, నీటి కేటాయింపులు, రుణాల సేకరణపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అటు అభివృద్ధికి, ఇటు రాజకీయ యుద్ధానికి వేదికవుతున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లో ప్రాజెక్టును 45 టీఎంసీల సామర్థ్యంతో చూపడం వెనుక బలమైన ఆర్థిక, సాంకేతిక కారణాలు కనిపిస్తున్నాయి.అంతర్జాతీయ సంస్థల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు పొందాలన్నా, కేంద్రం నుంచి పర్యావరణ , జలవనరుల అనుమతులు వేగంగా రావాలన్నా క్లీన్ అండ్ క్లియర్ ప్రాజెక్టుగా ఉండటం అవసరం. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై పెట్టిన భారీ పెట్టుబడులను, పాత అప్పులను తక్కువ వడ్డీ రేట్లకు మార్చుకోవడం ద్వారా ఖజానాపై భారం తగ్గించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# వేములవాడ ను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి.

## అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సుప్రసిద్ధ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాసనసభలో అన్నారు. సోమవారం రోజున శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చల్లో పాల్గొన్న ఆయన వేములవాడలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను సవివరంగా వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు 150 కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రుల సహకారం ఎంతో కీలకమని అని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం, శనివారం ఆదివారాలతో పాటు సోమవారం రోజున వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. అలాగే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్ ఏర్పాటు చేస్తే పర్యాటకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని తెలిపారు. ఆ ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్ క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు. మిడ్ మానేరు డ్యామ్ లో కూడా బోటింగ్ కు విశేష అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుంది అన్నారు. వేములవాడలో నిర్మించిన హరిత టల్ సరియైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మానం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 పూర్తయిన హరిత టల్ ను మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. వేములవాడను కేంద్రంగా చేసుకొని పరిసర ప్రాంతాలలోని కోనరావుపేట మండలం నాగారం, మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలు, చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని లంక రామన్న ఆలయం, రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను ఒకే హబ్ గా అభివృద్ధి చేయాలని సూచించారు. అలా చేస్తే వేములవాడకు వచ్చిన భక్తులు కనీసం ఒకరోజు పూర్తిస్థాయిలో ఉండే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. భక్తుల సంఖ్య నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధితో పాటు పర్యాటక సౌకర్యాలు కల్పన కూడా అత్యవసరమని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్. టూరిజం శాఖ వెంటనే నివేదికలు తెప్పించి నిధులు మంజూరు చేయాలని సభ ద్వారా ఆయన కోరారు. సంబంధిత విషయాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపిన విషయాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.

# భీమన్న ఆలయంలో అట్టహాసంగా ప్రారంభమైన శివదీక్షలు.

## 200 మంది శివ మాల ధారణ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సుప్రసిద్ధ దేవాలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన భీమేశ్వరాలయంలో సోమవారం వేకువజామున శివ దీక్షలు ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ శివనామస్మరణంతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. భీమేశ్వర ఆలయంలోని అభిషేక మండపంలో రాజన్న ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది భక్తులు శివ మాల ధారణ చేయడం జరిగింది. నుదుటన విభూతి, కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివమాల ధారణ చేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి ముందు శివుడి మాల ధారణ చేయడం గత 32 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. శివరాత్రి రోజున లింగోద్భవ సమయంలో మాలవిరమణ చేస్తారు. మానవుడు భగవత్ దీక్ష కలిగి ఉంటే అరిష్టాలు తొలగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



దీక్షలో అత్యంతమైనది శివదీక్ష లయకారుడైన శివుడిని రూపం ధరిస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. అందుకే శుభకరుడైన మహా శివుడిని భక్తులు ఇష్ట దైవంగా కొలుస్తారు.

# ప్రాథమిక సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

## ...– తొవిటి సదానంద చారి.

## – కాసుల కిరణ్ కుమార్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 5** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాదు సంస్థకు అనుబంధ సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీల లిమిటెడ్ సంఘాలకు గత ప్రభుత్వం 2018 – 19 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదు 2023 సంవత్సరంలో జూన్ నెలలో గత ప్రభుత్వం ఐదో నెంబర్ జీవో తీసి చేతివృత్తులకు అనే లక్ష రూపాయల సబ్సిడీ ప్రకటించి గతంలో ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను పట్టించుకోకుండా వ్యక్తిగత రుణాలు వారికి ఇష్టం వచ్చిన వారికి ఇవ్వడం జరిగింది అభయా హస్తం మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బిసి డిక్లరేషన్ ఈ చేతి వృత్తులకు సహాయం క్రమ సంఖ్య నెంబర్ 13 లో బీసీ కార్పొరేషన్లు ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో మా యొక్క తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ అనుబంధ సొసైటీలకు బడ్జెట్ కేటాయించాలని గతంలో 2018 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులను లబ్ధిదారుల పెండింగు దరఖాస్తులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 1964 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సహకార చట్ట ప్రకారంగా 11 మంది నుండి 15 మంది వరకు సభ్యులు కలిసి రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి సంఘాలను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ నందు అనుబంధ సంఘాలు గుర్తింపు పొందినవి ఇట్టి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు సబ్సిడీ ఇస్తామని ఏనాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులైన 1 ఇనుము 2 కర్ర 3 ఇత్తడి 4 శిల్పి 5 బంగారం కుల చేతివృత్తులతో పాటుగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినది ఈప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వము బిసి కామారెడ్డి డెకరేషన్ లో చెప్పిన విధంగా వెంటనే కో ఆపరేటివ్ సొసైటీలకు 10 లక్షల సబ్సిడీ రుణాలుఆర్థిక సహాయం బడ్జెట్ కేటాయించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నడుస్తున్న 11 బిసి కులాల ఫెడరేషన్ల లను కార్పొరేషన్ సంబంధించిన 11 మంది 15 మంది వరకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నటకు గతంలో ఆన్ లైన్ సిస్టం లను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వము సి సి జి ఆన్ లైన్ నిలిపి వేసినది సి సి జి కి కట్టవలసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంవెంటనే చెల్లించి ఆన్ లైన్ లను పునరుద్దించాలని డిమాండ్ చేస్తున్నాం మరియు 11 బీసీ కులాల ఫెడరేషన్ లను కార్పొరేషన్లను సంబంధించిన సహకార సంఘాలను మరియు మహిళ సొసైటీలను డ్వాక్రా మరియు శ్రీనిధి మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో అప్పు గ్రామీణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక మహిళా బృందాలకు మంజూరు చేస్తున్న ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వము ఈ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక మహిళ సహకార సంఘాల పాటుగా 11 బీసీ కులాల ఫెడరేషన్లు కార్పొరేషన్లు మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయంని అందించాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సహకార సొసైటీలకు 11 ఫెడరేషన్లు కార్పొరేషన్లు సహకార సంఘాలకు రిజిస్టర్ అయినటువంటి సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వము ఒకే సమయంలో ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు కటుకోజ్వల సదానందం ఆకారపు రమేష్, కలకోటి శారద జిల్లా నాయకులు తేలుకుంట్ల వెంకటేష్ నాంపల్లి విశ్వరూప చారి.

# ఘనంగా గోదాసి చిన్న పుట్టినరోజు వేడుకలు




**హన్మకొండ జనవరి5 ప్రజాబలం ప్రతినిధి**:కాంగ్రెస్ సీనియర్ యూత్ నాయకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16వ డివిజన్,గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్ గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది.మెగా హెల్త్ క్యాంపులో లక్ష్మీ గణపతి ఐ కేర్ హాస్పిటల్,శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్,అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ల ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి పై వైద్యులు టెస్టులు చేయడం జరిగినది ఇట్టి మెగా హెల్త్ క్యాంపులో దాదాపు గా 400 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది.ఇందులో దాదాపు 100 మందికి కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు హైదరాబాద్ కి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చికిత్స చేస్తాము అని అన్నారు.50 మంది కి దంతల సమస్య ఉంటే అక్కడికక్కడే సంబంధిత మెడిసిన్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా జనరల్ ఓపి ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి టెస్టులు చేసి ఫ్రీగా మందులు ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఇంతటి సేవా చేసినందుకు పుట్టినరోజున గోదాసి చిన్న కు ప్రజలు,డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.గోదాసి మిత్రమాండాలి,తన అభిమానులు అందరూ గజమాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటో తో గౌరవించడం జరిగినది. అదేవిధంగా జాన్ పాక,ధర్మారం గ్రామ లలో కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేయడం జరిగినది,ఇట్టి కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపూ సారన్న,ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్,గోదాసి వీరేశం,శివరాత్రి సురేష్,శివరాత్రి శేఖర్,సంజు,జీకే రాజ్ కుమార్, వద్లూరి సాయి,ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు,నూర్జహాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## 'జన నాయకుడు'పై ఎక్కువైన ఫోకస్

తమిళనాట స్టార్ హీరోగా గుర్తింపు తెచ్చుకొన్నారు తళపతి విజయ్. ఇప్పుడు ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు. 'జన నాయకుడు' తన చివరి సినిమాగా ఆయన ప్రకటించారు. దాంతో ఈ సినిమాపై ఫోకస్ మరింత ఎక్కువైంది. ఈ సంక్రాంతికి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు రానుంది ఇప్పుడు ట్రైలర్ వదిలారు. ట్రైలర్ అంతా.. విజయ్ ఎలివేషన్లకే వాడుకొన్నారు. అందరూ ఊహించినట్టుగానే కొన్ని పొలిటికల్ పంచ్ లు పడ్డాయి.

'ప్రజలకు మంచి చేస్తాననుకొని ఇందులోకి రాకు'

'అర్హత లేనివాళ్లంతా కలిసి నిలబడ్డారు.. వాళ్లు గెలవకూడదు''ప్రజలకు మంచి చేయడానికి రాజకీయాల్లోకి రమ్మంటే హత్యలు చేయడానికీ, దోచుకోవడానికేమిట్రా రాజకీయాల్లోకి వచ్చేది..'ఇలాంటి డైలాగులు తన రాజకీయం ఎలా ఉంటుందో చూపించడానికే అన్నట్టు సాగాయి. అలాగని కమర్షియల్ మీటర్ వదల్లేదు. రెండింటినీ బాగానే బ్లెండ్ చేశారు. 'యానిమల్'తో మరింత గుర్తింపు తెచ్చుకొన్న బాబీ డియోల్ ఇందులో విలన్. ఆయన పాత్ర కూడా చాలా పవర్ ఫుల్ గా తీర్చిదిద్దినట్టు అనిపిస్తోంది. తెలుగులో ఘన విజయాన్ని అందుకొన్న 'భగవంత్ కేసరి' ఈ చిత్రానికి స్ఫూర్తి. అఫీషియల్ రైట్స్ తీసుకొన్నారు కూడా. ఆ కలర్ ఈ సినిమాలోనూ కనిపిస్తుంది. అయితే.. పూర్తిగా 'భగవంత్ కేసరి'పై ఆధారపడకుండా విజయ్ క్రేజ్, తన పొలిటికల్ ఇమేజ్ ని దృష్టిలో ఉంచుకొని కథలో మార్పులు చేర్పులూ చేసుకొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండించండి TSGREA.





**ఖమ్మం ప్రతినిధి జనవరి 05 (ప్రజాబలం)** ఖమ్మం 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలను గత 20 నెలలుగా చెల్లించకపోవడంతో వారు ఈరోజు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వందలాదిమంది పెన్షనర్లను అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. పెన్షనర్ల అక్రమ అరెస్టులను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరు వేణు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకపోవడం కనీసం వారు సర్వీస్ లో ఉన్నప్పుడు దాచుకున్న జిపిఎఫ్ సరెండర్ లీవ్ తో పాటు న్యాయంగా రావలసిన గ్రాచుటీ కమ్యూటేషన్ తదితర ప్రయోజనాలు ఇవ్వకుండా వారిని మానసిక వేదనకు గురి చేయడం ప్రభుత్వానికి సరికాదని ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు

# జి.సి.ఎం.సి డి.సి ని కలసిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 జనవరి 2026**సోమవారం రోజున కొత్తగా విచ్చేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి మణికొండ మరియు నిక్నాంపూర్ డివిజన్లో నెలకొన్న పరిష్కారం కానీ పలు సమస్యలను లిఖితపూర్వకంగా అంద జేయడం జరిగింది. ముఖ్యంగా పైప్ లైన్ రోడ్ ఆంధ్ర బ్యాంక్ జంక్షన్, హరివిల్లు మర్రిచెట్టు రోడ్లలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా కనీసం ఎలక్ట్రికల్ పోల్స్ ని జరపడం, అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించడం, పుప్పాలగూడ స్మశాన వాటికకు రహదారిని ఏర్పరచడం, పుప్పాలగూడ పాత పంచాయతీ ఆఫీస్ పక్కన నిర్మితమవుతున్న భవనానికి అంబేద్కర్ భవనంగా పేరు పెట్టడం, బుల్కాపూర్ నాలాపై ఉన్న ఆక్రమణలను తొలగించి పునర్నిర్మాణం చేపట్టి మణికొండ నెక్లంపూర్ లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తగు చర్యలు తీసుకోవడం, దోమల నివారణకు చర్యలు చేపట్టడం, వీధి శునకాలకు తెలంగాణ గౌరవ హైకోర్టు తెలిపినట్టు షెల్టర్ మ్స్ నిర్మించడం లాంటి విషయాలపై వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భముగా పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, రమేష్, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆయన స్టైల్ వేరే సపరేటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి జనవరి05 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల నాలుగో డివిజన్ కార్పొరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయన రూటే సపరేటు గా ప్రజలకు ఏ కష్టం వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటూ తొందరగా పనులు కంప్లీట్ చేస్తూ ముందు సాగుతున్నాడు నిన్న భగీరథ పైపులు రిపేర్ చేస్తున్న సమయంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న రాజీవ్ గుట్ట ప్రజలకు తాగునీరు అందించేందుకు మంచి నీటి టాంకర్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనైనదిమన 4 వ డివిజన్ అభివృద్ధి కోసం సమస్య లు పరిష్కారానికి ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ మీరు అభిమానించే నాయకుడి గా సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నాడు కానీ నేటి సమాజంలో ప్రజా ప్రతినిధి అయిన తర్వాత ప్రజల అందుబాటులో లేని నాయకులు అనేకమంది ఉన్నారు కానీ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి నిత్యం ప్రజలతో ఉంటూ నాలుగవ డివిజన్ అభివృద్ధికి తోడ్పడుతున్నాడు

## కొండెక్కిన కోడి ధర

ఏపీలో కోడి మాంసం ధర కొండెక్కింది. కొత్త సంవత్సరం ఆరంభంలోనే వినియోగదారులకు షాకిస్తూ చికెన్ ధరలు ఆకాశాన్నంటాయి. మూడు నెలలుగా స్థిరంగా ఉన్న ధరలు, కేవలం రెండు వారాల వ్యవధిలోనే అమాంతం పెరిగాయి. గతంలో కిలో రూ. 260 వద్ద ఉన్న బ్రాయిలర్ చికెన్ ధర, ఇప్పుడు ఏకంగా రూ. 300 మార్కును తాకింది. మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ. 300 పలుకుతుండగా, లైవ్ కోడి ధర రూ. 170కి చేరింది. ఫారం కోడి మాంసం కిలో రూ. 180, బండ కోడి మాంసం రూ. 280గా అమ్ముతున్నారు. రానున్న సంక్రాంతి పండుగ డిమాండ్, కోళ్ల ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు. .

# మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజల కోసం











**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 జనవరి 2026**పోరు బాట పట్టిన స్థానిక బి.ఆర్.ఎస్ శ్రేణులు సోమవారం రోజున పుప్పాలగూడ బయుత్ కాలనీ పరిసర ప్రాంతం వద్ద మొదలుపెట్టి పాయినీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, పాషా కాలనీ, అల్జాపూర్ తది తర ప్రాంతాలలోనీ బాటసారులను కలువడం జరిగినది. ఇట్టి సందర్భముగా బహుళ అంతస్తుల సముదాయం అయిన ఆనందా మ్స్ వారి నిర్వాకం: తమ వద్ద పనిచేస్తున్న రోజు వారి కదుపులు కొడుతూ దినసరి కూలీగా 570/- చెల్లిస్తూ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. రాత్రి పగలనకా తిరుగు తున్న ట్రక్కుల కారణముగా ఇరువైపుల చింతచెట్టు, కే.జీ.ఎన్ జిరాక్స్ వరకు రహదారి మొత్తంగా దెబ్బతిని వాహన దారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు, పై పెచ్చు ట్రక్కుల వల్ల దుమ్ము ధూళితో పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. చెత్తను మునిసిపల్ ట్రక్కుల ద్వారా తరలించడంలో జాప్యం చేయవద్దని స్థానికులు విన్నవించు కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకం ఆదర్శ వంత మైనదని స్థానిక మహిళ జంగమ్మ వేనోళ్ళ పొగుడుతూ అప్పుడు తాను పొందిన కళ్ల జోడు పాడైన దని ప్రస్తుతం తనకు ఆదుకొనే నాధుడు కరువైనారని తన వ్యధను వెల్లడి చేయడం జరిగినది. తిరుమల హిల్స్ రహదారి కూడలిలో తరుచు రోడ్డు ప్రామాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరడమైనది.

అన్ని విషయాలను కూలకషముగ ఆలకించడం తత్ పర్యంతం సమస్యల పరిష్కార నిమిత్తమై వారితో మమేకమై, మీ తోడు మేముంటామని హామీనిస్తూ, సంబంధిత పిర్యాదులను మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా సమస్యలను ఒక కొలిక్కి తేవడానికి చిత్త శుద్ధితో మా వంతు కృషి చేస్తామని హామీ నిస్తూ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, దేవి ప్రియ, బాబు రావు, ఎర్రోళ్ల నగేశ్ తది తరులు తెలియ జేసినారు

# మున్సిపల్ చైర్మన్ పీఠం వైపు చిట్టి బాబు చూపు

### 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న బెదరని నాయకుడు మంత్రి దామోదరకు ప్రియమైన శిష్యుడుగా పేరు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 05 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్– జోగిపేట, స్థానిక మున్సిపల్ ఎన్నికల సమరం మొదలైంది, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, ఆశీస్సులతో, అధికార కాంగ్రెస్ పార్టీ అండదండలతో, ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ, ఎవరికి ఆపద వచ్చినా రాత్రి పగలు తేడా లేకుండా, కులమత విభేదాలు లేకుండా పలకరించే నాయకుడుగ, ఆకుల సత్యనారాయణ, అలియాస్ చిట్టిబాబుకు, జోగిపేట, పట్టణంలో మంచి పేరు ఉంది, ఆయన లీడర్ గా కాకుండా సేవకుడిగా ముందుండి, ఏ పనైనా తన పనిగా భావించి, ప్రజల సమస్యలు తీర్చడంలో, ముందు వరసలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, ఉన్నారు, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడికి, పట్టం కట్టాలని, మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు ఆలోచన చేస్తున్నారు, అందులో కష్టసుఖాలలో పలకరించే నాయకుడు చిట్టిబాబు, ప్రతిసారి మున్సిపల్ ఎన్నికలు వచ్చేసరికి, మేమున్నాం అంటే మేమున్నామని, ప్రజలను కాక పడుతున్నారు, ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకునే నాయకుడు ఉండాలని పలువురు చర్చించుకుంటున్నారు, ఈ నేపథ్యంలో చిట్టిబాబు, వైపు అందరి చూపులు చూస్తున్నాయి....

# అక్రమ ఇసుక నిలువల సీజ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 5 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల, కొర్పోల్ గ్రామ శివారులోని, మంజీరా పరివాహ ప్రాంతంలో, కొందరు ఇసుక వ్యాపారులు పెద్ద ఎత్తున, అక్రమంగా ఇసుక నిల్వ చేశారు, ఇది గమనించిన గ్రామస్తులు, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు, తెలపడంతో, ఆదివారం రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో, మంజీరా నది పక్కన ఉన్న ఇసుక నిలువలను పరిశీలించారు, సుమారు 100 ట్రాక్టర్లకు పైగా ఇసుక విలువ ఉన్నట్లుగా, ప్రాథమికంగా నిర్ధారించారు, దీంతో ఇసుక చుట్టూ ముగ్గు వేసి, విలువ చేసి ఉన్న ఇసుకను ఎవరూ తరలించ వద్దంటూ, ఇందుకోసం పోలీసులకు కూడా సమాచారం అందించి, ఇసుకను ఎవరు తరలించకుండా చర్యలు తీసుకోవాలని, సూచించడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు తెలిపారు, మైనింగ్ అధికారులు వచ్చి వేలంపాట వేసే వరకు, సీజ్ చేసిన ఇసుకను తరలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు

# వారసత్వ భూమి ఆక్రమణకు కుట్రవారసత్వ భూమి ఆక్రమణకు కుట్ర

## కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు యత్నం

## ఎవ్వరూ సహకరించొద్దంటూ హుకుం జారీ

## మీడియా సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న వృద్ధురాలు




**ఖమ్మం ప్రతినిధి జనవరి 05 (ప్రజాబలం)** ఖమ్మం నానమ్మ తాతయ్యల నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న కొంతమంది బెదిరింపులకు గురిచేస్తున్నారని కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారని, వారి నుండి తనను కాపాడి న్యాయం చేయాలని వైరా పట్టణంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు కిలారు పద్మజ కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలోని సర్వే నెంబర్ 1లో 963 చదరపు గజాలుండగా అందులో వారసత్వంగా, కోర్టు ద్వారా 465 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. ఆ స్థలాన్ని నా కూతురు మద్దిపాటి చంద్రలేఖకు పసుపు కుంకుమ కింద బహుమతిగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చానని తెలిపారు. 2024, జూలై 25న పణితి సైదులు, వడ్డాణపు రాంబాబు, పోటు మధుసూదన్‌రావు, గాదె రమేష్‌రెడ్డి, వడ్డాణపు శ్రీను, చెరుకూరి కోటేశ్వరరావు, ఏవురు సామ్రాజ్యం, ఆమె అల్లుడు వాసు తదితరులు కలిసి మూకుమ్మడిగా నా కూతురుకిచ్చిన స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న తాము వచ్చి అడ్డుకున్నామని, తర్వాత కాంపౌండింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టామని తెలిపారు. మళ్లీ 2024 సెప్టెంబర్ 2న పైన పేర్కొన్న వ్యక్తులు తమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తమపై దాడి చేయగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. కొంత పైసలు ఇచ్చి తమను స్థలం నుండి తరివేయాలని చూస్తున్నారని, బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి నుండి కాపాడాలంటూ గ్రీవెన్స్‌డేలో, పోలీస్ కమిషనర్కు సోమవారం వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు

# సి.ఎం.కప్ గ్రామస్థాయి ఎంపికల నమోదుజిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 05** :సి.ఎం.కప్ తెలంగాణ- 2025 (2వ ఎడిషన్) కొరకు గ్రామస్థాయి ఎంపికల నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల క్రీడాకారులు గ్రామస్థాయి ఎంపికల కోసం తప్పనిసరిగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. https://satg.telangana.gov.in/cmcup/ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆసక్తి గల క్రీడాకారులు తక్షణమే తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9963539234 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు

## ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో సమావేశం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 5** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను ఆయన విశదీకరించి, చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# లెప్రసీ డిటెక్షన్ క్యాంపెయిన్ పూర్తి డిఎంహెచ్ఓ ఎ. అప్పయ్య



**హన్మకొండ జనవరి 05 ప్రజాబలం ప్రతినిధి:** గత నెల డిసెంబర్ 18వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లాలో లెప్రసీ కేసులు గుర్తించడం అలాగే వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించినట్లు, పండుగలు సెలవుల కారణంగా నిన్నటి వరకు పూర్తి చేయడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు.ఈ సర్వేలో భాగంగా 2,10,861 గృహాలను సందర్శించి 8,13,286 మంది ప్రజలను సర్వే చేయడం జరిగిందని ఇందులో 2582 మంధిని ప్రాథమికంగా అనుమానితులను గుర్తించడం జరిగిందని వీరిలో( 5 )ఐదు కేసులు నిర్ధారించి చికిత్స ప్రారంభించడం జరిగిందన్నారు.ఇంకా అనుమానితులకు పరీక్షలు నిర్వహించి నిర్ధారించిన వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు.అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ జి మదన్మోహన్రావు ,హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ .శ్రీనివాస్, డిపిఎంఓలు సతీష్ రెడ్డి రవీందర్ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ఏఎన్ఎం లు,ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 05** :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని,తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మి తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మి తన భర్త చనిపోయారని,ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కారించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 5:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్లు, (109) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 05 :** జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని సంక్షేమ వసతిగృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వసతి గృహాల సంక్షేమ అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల నమోదులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తత చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు తయారుచేసిన 2026 నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డులను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, అన్ని శాఖల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ డబ్ల్యూ ఓ ధర్మానంద్ గౌడ్,డి.చందన కుమారస్వామి, వసతి గృహ సంక్షేమ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీలో చేరికలపర్వం.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన రుద్రవరం కాంగ్రెస్ కార్యకర్తలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 50 మంది బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రుద్రవరం లోని బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, రాబోయే కాలంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని, కేటీఆర్ సారథ్యంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందుతుందని విశ్వసించి బిఆర్ఎస్ పార్టీలోకి చేరామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు పచ్చిమట్ల తిరుపతి, అనుముల మల్లేశం, పెంటల రాజిరెడ్డి, కూతురు నరేష్, అనుముల బాలయ్య, పార్వతి రవి, పార్వతీ నరసయ్య, పార్వతి కనకయ్య, అంజయ్య, వంకాయల రాజనర్సు, ఆడుదుల మల్లయ్య, కట్ట రమేష్, గజ్జల వెంకటేష్, లింగుపల్లి అజయ్, బెజుగాం అజయ్, పాసుల మధు, బెజుగం అనిల్, అడుదుల కిషన్ తోపాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మొత్తం 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచంద్ర రావు, సీనియర్ నాయకులు మేకల రవి, రుద్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు నడిగట్టు హరికృష్ణ, రుద్రవరం సర్పంచ్ ఊరటి సునీ తరాజిరెడ్డి, రుద్రవరం ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు అలిపిరి సురేష్, సంతపురి లావ ణ్యమహేందర్ రెడ్డి, బాణాల రాజు, గుండెల్ని శ్రీనివాస్, కట్ట తిరుపతి, తునికి నరేష్, తాడేం లచ్చయ్య, గుండెల్లి రాజు, కట్ట ఎల్లయ్య, కుశ మల్లయ్య, ఎల్లా రాంరెడ్డి, ఏరుగోక్కుల దేవయ్య, కూతురు బక్కయ్య, బత్తుల శ్రీనివాస్, వంకాయల గట్టయ్య, కుశ రాజిరెడ్డి, ఎరుకల మల్లారెడ్డి, పార్వతి అంజయ్య, చితుకూరి అశోక్, ఎరుకల లచ్చిరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు.

## కోడె మొక్కుల కోసం బారులు తీరిన భక్తులు.

## వనదేవతల దర్శనానికి ముందు, రాజన్నకు మొక్కుల చెల్లింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో సోమవారం రోజున భక్తుల తాకిడి పెరిగింది. జనవరి చివరి వారంలో జరిగే ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వేములవాడ భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధికంగా రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగే సమ్మ క్కసారక్క జాతరకు వెళ్లే భక్తులు అంతకంటే ముందే వేములవాడ రాజన్న దర్శించుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా కొనసాగుతున్నది. ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించి, ఆ తర్వాతే వనదేవతల దర్శనానికి వెళ్లడం శుభప్రదం అని భక్తులు భావిస్తారు. సుదూర ప్రాంతాల నుండి వేములవాడకు తరలివచ్చిన భక్తులు వేకువజామునుండే పవిత్ర జల్లుల స్నానాలు చేసి, తల నీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించి, అనంతరం భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే కోడెమొక్కుల కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించడంతోపాటు భద్రతను కట్టుదిట్టం చేశారు. భీమేశ్వరాలయంలో స్వామిని దర్శించుకున్న భక్తులు శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడంతో బద్ది పోచమ్మ ఆలయంలో కూడా భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. బోనాలు సమర్పించడానికి భక్తులకు మూడు గంటల సమయం పట్టింది.

## త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలోనైనా

## బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించాలి.

### బీసీలకు ఇచ్చిన హామీలను రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా నెరవేర్చాలి.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాష్ట్ర ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నట్లుగా, ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వస్తున్న సమాచారం దృష్ట్యా కొండ దేవయ్య పటేల్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జ్ సోమవారం రోజు ఉదయం బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా, గతంలో మాదిరిగానైనా 23 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా, కేవలం 17 మాత్రమే రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, బీసీల్లో వచ్చిన రాజకీయ చైతన్యం, ఐక్యతతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 46.15 శాతం, రాష్ట్రంలో 39.5 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకొని బీసీలు తమ సత్తా చాటారని కొండా దేవయ్య, పొలాస నరేందర్ అన్నారు. పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించినట్లుగా, మున్సిపల్ ఎన్నికలలో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించుటకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరవించుకోవాలని, బీసీ సమాజానికి ఇచ్చిన హామీలను సంపూర్ణంగా, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, శాశ్వతంగా అమలు చేసిన పిదప మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొండా దేవయ్య, పొలాస నరేందర్ కోరారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం త్వరలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వివిధ బీసీ సంఘాల నేతలతో సమావేశాన్ని నిర్వహిస్తామని చేసిన ప్రకటనను బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తుందని, బీసీల సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం కాకుండా చూడాలని, చట్టబద్ధమైన 42 రిజర్వేషన్లతోనే మున్సిపల్ ఎన్నికలు జరపాలని, అందుకు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లు బీసీల పన నిలబడి కృషి చేయాలని ఇరువురు బీసీ నాయకులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు కందుకూరి రామ గౌడ్, కత్రోజు ప్రభాకర్, సాయికృష్ణ, నేరెళ్ల అనిల్, గోగికారి రాజు, భోగి కార్య లక్ష్మణ్ రాజు, దుంపట్టపెల్లి రాజేశం, కుంభం రవి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా

## చేపట్టాలిజిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 05 :** జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు తమ కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు ప్రభుత్వానికి,ప్రజలకు వారిధిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వేదికగా పని చేస్తున్నాయని,మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మీసేవ నిర్వాహకులు తమ కేంద్రాల పని వేళలను ఖచ్చితంగా పాటించాలని, వివిధ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను ప్రతి మీ సేవ కేంద్రంలో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. నిర్దేశిక రుసుముకు మించి వసూలు చేయకూడదని,దరఖాస్తు సమయంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ప్రతి మీ సేవ కేంద్రంలో హెల్ప్ లైన్ నెంబర్, సంబంధిత తహసిల్దార్ పేరు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల కాల పరిమితి ముగిసిన వారు మార్చి లోగా తమ అనుమతులను పునరుద్ధరించుకోవాలని తెలిపారు. మీసేవ కేంద్రం పొందిన వారు మాత్రమే కేంద్రాన్ని నిర్వహించాలని, వివిధ సేవల నిమిత్తం మీ సేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హత గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ప్రక్రియ నిర్వహించేందుకు మీ సేవా కేంద్రాలకు అవకాశం కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో ఉండొద్దు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జనవరి 05 ప్రజాబలం ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. రిమార్కులు లేకుండా దరఖాస్తులను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలు అధికశాతం పెండింగ్‌లో ఉన్న తహశీల్దార్లు, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖలు పరిష్కానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ సందర్భంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్ఓలు, ఆర్పీలు డోర్‌టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టానలన్నారు. నలలబె సంవత్సరముల పైబడిన, నలబళె సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com